

అనంత జనశక్తి

జనం కోసమే మా అక్షరం

17.11.2026
బుధవారం | రంగారెడ్డి
సంపుటి : 01 | సంచిక: 138
పేజీలు : 08 | వెల: రూ.5

AJS అనంత జనశక్తి జనం కోసమే మా అక్షరం

PUBLISHED BY ANANTAPUR, KADAPA, CHITTOR, VISAKHAPATNAM, SRIKAKULAM, EALLURU, TIRUPATHI, ONGOLE, VIJAYAWADA, NELLORE, PRAKASHAM, GUNTUR, KURNOOL.

17 ఏళ్ల తర్వాత బెయిల్

- బిల్కిస్ బానో కేసు దోషులకు భారీ ఊరట
- 2017 మే నాటి బాంబే హైకోర్టు తీర్పు
- యావజ్జీవ శిక్షను తాత్కాలికంగా నిలిపివేత
- అక్టోబర్ 28న ఉత్తర్వులు జారీ 2లో..
- ఇద్దరు దోషులకు సుప్రీంకోర్టు బెయిల్



న్యూఢిల్లీ, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్

దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన బిల్కిస్ బానో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో జీవితఖైదు పడిన ఇద్దరు దోషులు బిపిన్‌చంద్ జోషి, ప్రదీప్ మోధియాలకు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది.

తీవ్రవాయుగుండం

కోస్తాంధ్రకు మళ్లీ హెచ్చరికలు

- 3 రోజులపాటు తెలంగాణలోనూ వర్షా లు
- రాబోయే 48 గంటల్లో ఇది అతి తీవ్ర తుపానుగా.. 2లో..

అమరావతి, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్

తెలుగు రాష్ట్రాలకు మరోసారి తుపాను ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ, దానికి ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర వాయుగుండం క్రమంగా బలపడుతూ తీరం వైపు కదులుతోంది. గడిచిన 6 గంటల్లో ఇది గంటకు 8 కిలోమీటర్ల వేగంతో కదులు తోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.ప్రస్తుతం ఈ తీవ్ర వాయుగుండం చెన్నైకి 720 కిలోమీటర్లు, విశాఖ పట్నానికి 820 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 940 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.



మహనీయుడు రామోజీరావు

- విలువల కోసం రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటన
- రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రధానోత్సవం
- ప్రతిసారీ ఆశ్చర్యపరిచేవారు..
- ఆయనలో ఒక సలహాదారు కనిపించారు
- ఇది అత్యంత గౌరవమైన కార్యక్రమం 2లో..





విజయవాడ, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్

దివంగత రామోజీరావును కలిసిన ప్రతి సందర్భంలోనూ తాను ఆశ్చర్యపోయేవాడినని, దేశంలోని సమస్యలకు పరిష్కారం, ఆ పరిష్కారంలో స్పష్టత, స్థిరత్వం ఉండేలా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసేవారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. విజయవాడలో నిర్వహించిన రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు.

పాత పెన్షన్ కోసం ఉద్యోగుల పోరు

- రాష్ట్రవ్యాప్తంగా సామూహిక సెలవు
- 2.15 లక్షల మంది ఆందోళన
- 17న రాష్ట్రవ్యాప్తంగా సామూహిక సెలవు
- సుమారు 2.15 లక్షల మంది ఈ ఆందోళనలో
- ఇప్పటికే 1.5 లక్షలకుపైగా సెలవు దరఖాస్తులు
- పెండింగ్ బిల్లుల చెల్లింపు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు
- మొత్తం 42 డిమాండ్లను ప్రభుత్వం ముందు



హైదరాబాద్, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్

తెలంగాణలో పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరణ కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నాయి. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 17వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సామూహిక సెలవు పాటించాలని నిర్ణయించాయి. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రకటించి 3 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్ సీపీఎస్ ఈయూ) వెల్లడించింది. అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్మదీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.6 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులు ఉండగా.. వారిలో 45 వేల మంది అత్యవసర సేవల విభాగాల్లో పనిచేస్తున్నారని యూనియన్ తెలిపింది. మిగిలిన ఉద్యోగుల్లో ఇప్పటికే 1.5 లక్షల మందికిపైగా సామూహిక సెలవు కోసం దరఖాస్తులు సమర్పించారని పేర్కొంది. మొత్తం 2.15 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ నిరసనలో పాల్గొనే అవకాశం ఉందని వెల్లడించింది. ఉద్యోగుల ఉద్యమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ నెల 17వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్మదీక్షలో పాల్గొంటానని తెలిపారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని టీఎస్ సీపీఎస్ ఈయూ రాష్ట్ర కార్యవర్గం స్పష్టం చేసింది. మరోవైపు.. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించే అంశంపై తక్షణమే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది. హైదరాబాద్‌లోని రెవెన్యూ భవన్‌లో సోమవారం జరిగిన జేఏసీ అత్యవసర సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. గతంలో సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు మార్పు అంశంపై ఉద్యోగ సంఘాల నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపిందని జేఏసీ నేతలు గుర్తుచేశారు. 2లో..

ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాదులు మృతి

- కుల్గాం దాడి సూత్రధారి లతీఫ్ భట్ హతం
- సీఆర్పీఎఫ్ క్యాంప్ దాడి సూత్రధారి హతం
- లష్కరే తోయిబా మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది
- మహ్మద్ లతీఫ్ భట్‌తో సహా ఇద్దరు హతం

2లో..

పంచాయతీ ఎన్నికల రెండో దశకు నోటిఫికేషన్

- ఈనెల 18 నుంచి నామినేషన్లు
- 20 వరకు నామినేషన్లు స్వీకరించి
- నవంబర్ 29న పోలింగ్, ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ 5లో..

అమరావతి, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్
రాష్ట్రంలో పంచాయతీ న్నికల రెండో దశ నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సోమవారం అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు.

డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణమే ప్రధాని మోదీ లక్ష్యం

- యువతకు డ్రగ్స్ పెను ముప్పు
- డ్రగ్స్‌పై మోదీ యుద్ధం
- హైదరాబాద్‌లో మూడు రోజుల నడక
- భారీగా పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపు


2లో..

ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ కావాలనే హక్కు ఎవరికీ లేదు


2లో..

అంగన్‌వాడీ కేంద్రాల పాల ధర పెంపు

- లీటర్‌పై రూ.9 పెంచుతూ..
- ఏపీ ప్రభుత్వ నిర్ణయం
- ఈ మేరకు ఆర్థికశాఖ దగ్గర దస్త్రం ఉంది
- త్వరలోనే ఆదేశాలు జారీ
- ధర పెంచడంతో వ్యయం రూ.531 కోట్లు 5లో..



విజయ డెయిరీ ఛైర్మన్ ఎన్నిక చెల్లదు

- నలుగురు డైరెక్టర్లకు షాక్ 5లో..
- ఏపీ హైకోర్టు సంచలన ఆదేశాలు
- కోరం లేనందున చెల్లదన్న హైకోర్టు
- ఎన్నికను సవాల్ చేస్తూ కొందరు పిటీషన్

రొయ్య రైతుల పేరుతో జగన్‌ది కపట ప్రేమ.. సాక్షిది విషప్రచారం!

- జగన్, సాక్షి కలిసి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం సిగ్గుచేటు
- రైతుల కష్టాలను రాజకీయాలకు వాడుకోవడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం
- తుఫాను బాధిత ఆక్వా రైతులకు అండగా కూటమి ప్రభుత్వం.. రూ.3.96 కోట్ల నష్టం అంచనా
- అచ్చెన్నాయుడు ఘాటు విమర్శలు



అమరావతి, నవంబర్ 16: అనంత జనశక్తి ప్రతినిధి

రొయ్య రైతులపై కపట ప్రేమ ఒలకబోస్తూ గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్, సాక్షి పత్రిక కలిసి కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారానికి తెరలేపారని రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. రైతుల కష్టాలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ, ప్రభుత్వం చేపడుతున్న చర్యలను దాచిపెట్టి తప్పుడు కథనాలు ప్రచురించడం సిగ్గుచేటన్నారు. 2లో..

ఎస్సీ, ఎస్టీలకు రిజర్వ్ కావాలనే హక్కు ఎవరికీ లేదు

న్యూఢిల్లీ, నవంబర్ 16, అనంతజనశక్తి న్యూస్

స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమ నియోజకవర్గం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వ్ కావాలనే హక్కు ఎవరికీ లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. రిజర్వేషన్ల రొటేషన్ విధానాన్ని పూర్తిగా ఆయా ప్రభుత్వాల విచక్షణాధికారమేనని న్యాయస్థానం తేల్చిచెప్పింది. మహారాష్ట్ర జిల్లా పరిషత్, పంచాయత్ సమితి రూల్స్ 2025లోని 'రూల్ 12'ను సుప్రీంకోర్టు సమర్థించింది. ముంబై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

17 ఏళ్ల తర్వాత బెయిల్

న్యూఢిల్లీ, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్



దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన బిల్కిస్ బానో కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో జీవితఖైదు పడిన ఇద్దరు దోషులు బిపిన్‌చంద్ జోషి, ప్రదీప్ మోధియాలకు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. వారి యావజ్జీవ కారాగార శిక్షను తాత్కాలికంగా నిలిపివేస్తూ.. బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 28వ తేదీన వెలువరించిన ఈ ఆదేశాల్లో ధర్మాసనం పలు కీలక అంశాలను ప్రస్తావించింది. పిటిషనర్లు ఇప్పటికే 17 సంవత్సరాలకు పైగా జైలు జీవితం గడిపారని, అంతే కాకుండా వారు దాఖలు చేసిన అప్పీలులో వాస్తవాలు, న్యాయపరమైన అంశాలు లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది. 2017 మే నెలలో బాంబే హైకోర్టు తమ జీవితఖైదును సమర్థిస్తూ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ వీరిద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. బెయిల్ మంజూరు చేసే సమయంలో.. పిటిషనర్లలో ఒకరైన జోషి తీవ్ర మైన శారీరక అంగవైకల్యంతో బాధ పడుతున్న విషయాన్ని కూడా ధర్మాసనం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుంది. విచారణ సందర్భంగా ప్రభుత్వ తరపు న్యాయవాది వీరి బెయిల్ పిటిషన్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. వీరు చేసిన నేరం అత్యంత తీవ్రమైనదని, ట్రయల్ కోర్టుతో పాటు హైకోర్టు కూడా వీరి నేరాన్ని ఏకగ్రీవంగా నిర్ధారించాయని గుర్తుచేశారు. అయితే దోషుల తరపు న్యాయవాది ఈ వాదనలను తోసిపుచ్చుతూ బలమైన అంశాలను కోర్టు ముందుంచారు. పిటిషనర్లలో ఒకరి పేరు అసలు ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) లోనే లేదని, నేరం జరిగిన దాదాపు మూడేళ్ల తర్వాత ఆయన్ను ఈ కేసులో ఇరికించారని న్యాయవాది వాదించారు.

ఈ ఏడాది మార్చి నెలలో వీరి పిటిషన్‌పై సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అంతకుముందు జరిగిన విచారణల్లోనూ డిఫెన్స్ న్యాయవాది పలు కీలక వాదనలు వినిపించారు. అత్యాచార ఆరోపణలకు సంబంధించి బాధితురాలు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో గానీ, వైద్య పరీక్షల సమయంలో డాక్టర్ ముందు నమోదు చేసిన స్టేట్‌మెంట్‌లో గానీ ఈ ఇద్దరు పిటిషనర్ల పేర్లను ప్రస్తావించలేదని తెలిపారు. ఘటన జరిగిన సమయంలో అక్కడున్న గుంపులో వీరు కూడా ఉండి ఉండవచ్చనే అంశం తప్ప, వీరు ప్రత్యక్షంగా నేరానికి పాల్పడినట్లు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొన్నారు.

కాగా గతంలో గుజరాత్ ప్రభుత్వం ముందస్తుగా విడుదల చేసిన 11 మంది దోషుల జాబితాలో వీరిద్దరూ ఉన్నారు. అయితే ఆ విడుదల ఉత్తర్వులను 2024 జనవరిలో సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ కేసులో శిక్ష తగ్గింపు నిర్ణయం తీసుకునే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసిన సర్వోన్నత న్యాయస్థానం.. 11 మంది దోషులను రెండు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించడంతో వారంతా తిరిగి జైలుకు వెళ్లారు. తాజాగా వీరిలో ఇద్దరికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

రొయ్య రైతుల పేరుతో జగన్‌ది కపట ప్రేమ.. సాక్షిది విషప్రచారం!



(మొదటి పేజీ తరువాయి)

ఆర్నాబ్, మురసు తుఫానులతో 1,071 మంది ఆక్వా రైతులకు చెందిన 1,720.90 హెక్టార్లలో నష్టాన్ని గుర్తించి, ఎన్డీఆర్ఎఫ్ నిబంధనల ప్రకారం రూ.3.96 కోట్ల నష్టం అంచనా వేసి కేంద్రానికి పరిహార ప్రతిపాదనలు పంపామని తెలిపారు. తుఫానులకు ముందే రైతులను అప్రమత్తం చేసి నష్టనివారణ చర్యలు చేపట్టామని, ఇన్ని చర్యలు తీసుకుంటుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సాక్షి ఎలా రాస్తుందని ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో 100 కౌంట్ రొయ్యల ధర కిలో రూ.200 నుంచి రూ.210 పరిధిలో ఉండగా, ఈ ఏడాది సెప్టెంబర్‌లో రూ.280కి చేరిన విషయం జగన్‌కు, సాక్షికి కనిపించలేదా అని మంత్రి నిలదీశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్, సరఫరా, ఎగుమతుల పరిస్థితులతో ధరల్లో హెచ్చుతగ్గులు వస్తాయని, ప్రపంచ మార్కెట్ పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమన్నారు. రైతులకు మెరుగైన ధరలు అందించేందుకు ఫార్మ్‌గేట్ ప్రైస్ మానిటరింగ్ కమిటీ ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నామని, మేత ధరలపై ప్రతి 45 రోజులకు రైతు సంఘాలు, కంపెనీలతో సమీక్షిస్తున్నామని తెలిపారు. రైతులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, వాస్తవాలను వక్రీకరించి భయాందోళనలు సృష్టించడం జగన్, సాక్షికే చెల్లిందని విమర్శించారు.ఆక్వా రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సాక్షి ఎందుకు దాచిపెడుతోందని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 75 వేల ఆక్వా విద్యుత్ కనెక్షన్లకు రూ.1,300 కోట్ల మేర రాయితీ కల్పిస్తూ అర్హులైన రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే అందిస్తున్నామని వివరించారు. రైతుల సాగు వ్యయం తగ్గించడం, గిట్టుబాటు ధరలు అందించడం, ఎగుమతి అవకాశాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల సమస్యలను ఎత్తిచూపితే స్వాగతిస్తామని, కానీ వారి కష్టాలను అడ్డుపెట్టుకొని రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. జగన్, వైసీపీ, సాక్షి ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆక్వా రైతులకు అండగా నిలుస్తుందని, రైతుల సంక్షేమం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

తీవ్రవాయుగుండం కోస్తాంధ్రకు మళ్లీ హెచ్చరికలు

అమరావతి, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్

తెలుగు రాష్ట్రాలకు మరోసారి తుపాను ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ, దానికి ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర వాయుగుండం క్రమంగా బలపడుతూ తీరం వైపు కదులుతోంది. గడిచిన 6 గంటల్లో ఇది గంటకు 8 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.ప్రస్తుతం ఈ తీవ్ర వాయుగుండం చెన్నైకి 720 కిలోమీటర్లు, విశాఖ పట్నానికి 820 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 940 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.

అతి తీవ్ర తుపానుగా మారి కోస్తాంధ్ర వైపు..

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం..... ఈ తీవ్ర వాయుగుండం దక్షిణమధ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో సాయంత్రానికి తుపానుగా బలపడే అవకాశం ఉంది. ఆ తర్వాత మంగళవారం (నవంబర్ 17) నాటికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందనుంది. ఆ తదుపరి 48 గంటల్లో ఇది మరింత శక్తివంతమై 'అతి తీవ్ర తుఫాను'గా మారి కోస్తాంధ్ర తీర ప్రాంతానికి చేరుకునే అవకాశాలు ఉన్నాయి. సముద్రం అల్లకల్లోలంగా మారనున్ననేపథ్యంలో మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ తుఫాన్ ప్రభావంతో కోస్తాంధ్రలో గురు, శుక్రవారాల్లో ఈదురుగాలులతో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సాయంత్రం నుంచి కోస్తా తీరం వెంబడి గంటకు 40 60కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే సూచనలున్నాయి.

తెలంగాణలో నవంబర్ 19 నుంచి వర్షా లు...

బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ తుఫాన్ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై కూడా పడనుంది.నవంబర్ 18వ తేదీ వరకు తెలంగాణలో పొడి వాతావరణమే కొనసాగుతుంది.రాబోయే రెండు రోజుల పాటు కనిష్ట ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదు. అయితే.... నవంబర్ 19వ తేదీ ఉదయం నుంచి రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారనుంది. నవంబర్ 19న తెలంగాణలోని అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. నవంబర్ 20న రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయి. నవంబర్ 20 ఉదయం నుంచి 21 ఉదయం మధ్య (ఆరో రోజు హెచ్చరికల్లో భాగంగా) తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అంతేకాకుండా గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయి. ఇక నవంబర్ 21న కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి.

ఇవాళ హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లో



ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయపు వేళల్లో పొగమంచు లేదా మసక వాతావరణం ఏర్పడుతుంది. నగరంలో గరిష్ట ఉష్ణోగ్రత 32 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత 17 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉంది. ఉపరితల గాలులు ఈశాన్య దిశ నుంచి గంటకు 4 నుంచి 6 కిలోమీటర్ల వేగంతో వీస్తాయి. గత 24 గంటల్లో నగరంలో గరిష్ట ఉష్ణోగ్రత 31.4 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 16.4 డిగ్రీలుగా నమోదైంది.

పాత పెన్షన్ కోసం
ఉద్యోగుల పోరు

(మొదటి పేజీ తరువాయి)

ఈ అంశంపై అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హామీ ఇచ్చారని తెలిపారు. అయితే నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జేఏసీ మొత్తం 42 డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచింది. వీటిలో ప్రధానంగా రెండో వేతన సవరణ సంఘం సిఫార్సులను 2023 జూలై 1వ తేదీ నుంచి అమలు చేయాలని కోరింది. అలాగే 2004 సెప్టెంబర్ 1వ తేదీ కంటే ముందు నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను మూడు నెలల్లో చెల్లించాలని.. గ్రాట్యుటీ గరిష్ఠ పరిమితిని కనీసం రూ.20 లక్షలకు పెంచాలని కోరింది. పట్టణ ప్రాంతాల్లో ఇంటి అద్దె భత్యాన్ని (హెచ్ఆర్ఏ) 35 శాతానికి, జిల్లా కేంద్రాల్లో 30 శాతానికి పెంచాలని ప్రతిపాదించింది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని సూచించింది. విద్యాశాఖలో ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసి పదోన్నతుల అవకాశాలు కల్పించాలని జేఏసీ కోరింది. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధానాన్ని అమలు చేయాలని, అందుకు అనుగుణంగా సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులను సవరించాలని పేర్కొంది. మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు 010 హెడ్ ఆఫ్ అకౌంట్ కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసింది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం, అర్హులైన ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సేవలను క్రమబద్ధీకరించడం, జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు నాలుగేళ్ల నిరంతర సేవ ఆధారంగా నోషనల్ ఇంక్రిమెంట్లు కల్పించడం వంటి అంశాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది.

దివ్యాంగ ఉద్యోగులకు పదోన్నతుల్లో ప్రస్తుతం ఉన్న 3 శాతం రిజర్వేషన్‌ను 4 శాతానికి పెంచాలని జేఏసీ కోరింది. బదిలీల్లో ప్రాధాన్యత కల్పించేందుకు వైకల్య శాతానికి సంబంధించిన అర్హత పరిమితిని 70 శాతం నుంచి 40 శాతానికి తగ్గించాలని సూచించింది. వేసవి సెలవులు, ఇతర సెలవుల సమయంలోనూ కన్వేయన్స్ అలవెన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేసింది. ఇక రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ టెక్నికల్ సిబ్బంది సేవలను కొనసాగించాలని, గ్రామ పాలన అధికారులకు కార్యాలయ భవనాలు నిర్మించాలని, అర్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలని కోరింది. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు శిక్షణ, పదోన్నతులు, కొత్త వైద్య కళాశాలల్లో అవసరమైన పోస్టుల మంజూరు వంటి అంశాలను కూడా ప్రస్తావించింది.

ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు, సంక్షేమానికి సంబంధించిన సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని జేఏసీ నేతలు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యోగ సంఘాలతో చర్చించి, ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరిపి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు ఓపీఎస్ పునరుద్ధరణపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఉద్యోగ సంఘాలు పట్టుబడుతున్నాయి. ఈ నెల 17వ తేదీన జరగనున్న సామూహిక సెలవు, ధర్మదీక్షలతో పెన్షన్ అంశంపై ఉద్యమం మరోసారి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారనుంది.



మహనీయుడు రామోజీరావు

విజయవాడ, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్

దివంగత రామోజీరావును కలిసిన ప్రతి సందర్భంలోనూ తాను ఆశ్చర్యపోయేవాడినని, దేశంలోని సమస్యలకు పరిష్కారం, ఆ పరిష్కారంలో స్పష్టత, స్థిరత్వం ఉండేలా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసేవారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. విజయవాడలో నిర్వహించిన రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు.

ప్రతిసారీ ఆశ్చర్యపరిచేవారు..

''రామోజీరావు 90వ జయంతి సందర్భంగా అద్భుతమైన ప్రతిభా పాటవాలను కలిగిన వారికి సన్మానం చేసే కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. రామోజీరావుగారు భౌతికంగా మన మధ్య లేకపోయినా వారు స్థాపించిన సంస్థల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమైనవి. రామోజీరావుగారితో నాకు అనుకోకుండా పరిచయమైంది.నరేంద్రమోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్తుండగా ట్రాఫిక్ కారణంగా మధ్యలోనే ఆగిపోయాను. ఆ సమయంలో రామోజీరావుగారు తన కారులో ఆ ప్రమాణ స్వీకారోత్సవానికి తీసుకెళ్లారు. ఆయన్ను వివిధ సందర్భాల్లో నాలుగుసార్లు కలిశాను. కలిసిన ప్రతిసారీ ఆశ్చర్యపోయేవాడిని. ప్రపంచంలో ప్రతి విషయంపైనా ఆయనకు అద్భుతమైన అవగాహన ఉంది. సమస్యలకు పరిష్కారమే కాదు, అందులోనూ స్పష్టత, స్థిరత్వం ఉండేది. తాను నమ్మిన వాటిపై స్థిరంగా నిలబడేవారు''

ఆయనలో ఒక సలహాదారు కనిపించారు..

''ఒకసారి ఉత్తర్‌ప్రదేశ్‌కు సంబంధించిన చర్చ వచ్చింది. నేను యూపీలో ప్రతి మారుమూల ప్రాంతానికి తిరిగాను. అయితే, ఒక హిందీరాని వ్యక్తి, యూపీకి సంబంధించి వ్యవహారాలపై సమగ్రంగా మాట్లాడటం నాకు ఆశ్చర్యమనిపించింది. యూపీలో ఎన్నికల్లో ఎలాంటి పరిణామాలు జరగబోతున్నాయో సులువుగా చెప్పేసేవారు. ఆర్టికల్ 370 రద్దు, ఈశాన్య రాష్ట్రాల్లో విభజన వాదం.. దాని మూలకారణం ఇలా ఎన్నో విషయాలు ఆయన చేతి వేళ్లపై ఉండేవి. అప్పుడు నాకొకటి అనిపించింది. దేశంలో ఉన్న అనేక సమస్యల పరిష్కారాన్ని కనిపెట్టడానికి ఒక అడ్వైజర్ ఉండాలనుకుంటే, అది రామోజీరావు రూపంలో చూడొచ్చని అనిపించింది. వారి గురించి అనేక విషయాలు తెలుసుకునే ప్రయత్నం చేశా. కిషన్‌రెడ్డి ద్వారా కొత్త విషయాలు తెలుసుకునే కొద్దీ వారిపై, వారి వ్యక్తిత్వంపై గౌరవం పెరిగింది''

రాజీలేని పోరాటం చేశారు..

''90 సంవత్సరాలు వెనక్కి తిరిగి చూస్తే చాలా సామాన్యంగా అనిపించవచ్చు. కానీ, ఆయన పడిన కష్టం, దేశసమగ్రాభివృద్ధికి ఆయన భాగస్వామ్యం అందరం గుర్తించాలి. కృష్ణా జిల్లాలోని మారుమూల గ్రామంలో జన్మించిన ఆయనకు వారసత్వంగా ఆస్తులు, అవకాశాలు లేవు. పాత్రికేయ రంగంలో డిగ్రీ కూడా లేదు. కానీ, ఆయన కళ్లలో దార్శనికత, కష్టపడి పనిచేయాలనే తపన కనిపించాయి. దీక్ష, కఠోర పరిశ్రమతో ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ప్రతి ఉదయం తెలుగు ప్రజలకు సత్యం పరిచయం చేయాలన్న ప్రయత్నం చేశారు. ఈ విషయంలో ఆయన్ను రామ్‌నాథ్ గోయెంకా లాంటి వారితోనే పోల్చగలం. పత్రికా రంగంలో ఆయన ఎన్నో ప్రయోగాలు చేశారు. 24 గంటల పాటు ఒక ప్రాంతీయ భాషా వార్తా ఛానల్ ప్రారంభించారు. దేశంలోని ఇతర ప్రాంతీయ భాషల వార్తా ఛానళ్లు ప్రారంభించి గౌరవాన్ని పెంచారు. అనేక సంఘర్షణల మధ్య ఈ పోరాటాన్ని వారు కొనసాగించారు.ఆర్థిక, మానసిక ఒత్తిళ్లను ఎదుర్కొంటూ పాత్రికేయ రంగంలో రాజీలేని పోరాటం చేశారు. ముఖ్యంగా విలువల కోసం రాజీలేని పోరాటం చేసిన వారు మహనీయులు అవుతారు. అటువంటి మహనీయుడు రామోజీరావు''

ఇది అత్యంత గౌరవమైన కార్యక్రమం..

'పద్మ విభూషణ్‌గా ఆయన్ను గౌరవించినప్పుడు తెలుగు గౌరవానికి, పాత్రికేయ రంగానికి లభించిన గౌరవం అని గుజరాత్‌లోని ఓ పత్రిక రాసింది.ఆయన ప్రారంభించింది కేవలం పత్రిక మాత్రమే కాదు. విలువలతో కూడిన సంస్థగా నిలిపి అది నిరంతరం కొనసాగేలా చేశారు.సినిమా రంగంలోనూ విశేషసేవలందించారు.డబ్బులు, కథ, కళాకారులు ఉంటే రామోజీ ఫిల్మ్‌సిటీలో సినిమా నిర్మించేయవచ్చని ఓ గుజరాతీ నిర్మాత నాతో చెప్పారు. నేడు 9 రంగాల్లో విశిష్టమైన సేవలు అందించిన వ్యక్తులకు రామోజీ ఎక్స్‌లెన్స్ అవార్డులు అందించటం అత్యంత గౌరవమైన కార్యక్రమం. అవార్డీలందరికీ అభినందనలు. రామోజీరావు పేరు ఉన్న ఈ అవార్డులు అందటం వారి జీవితంలో ఓ మరపురాని విలువైన అంశంగా మారుతుంది'' అని అమిత్ షా అన్నారు.



ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాదులు మృతి

శ్రీనగర్, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్



కుల్గాం ఉగ్రదాడికి భద్రతా బలగాలు ప్రతీకారం తీర్చుకున్నాయి. సీఆర్పీఎఫ్ క్యాంప్‌పై దాడి ఘటనలో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, లష్కరే తోయిబాకు చెందిన లతీఫ్ భట్ హతమయ్యాడు. కుల్గాం జిల్లాలోని లారూ ప్రాంతంలో భద్రతా దళాలు చేపట్టిన గాలింపు చర్యల సందర్భంగా ఈ ఎదురుకాల్పులు జరిగాయి. సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో లతీఫ్‌తో సహా ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. జమ్మూ కాశ్మీర్‌లోని కుల్గాంలో సీఆర్పీఎఫ్ భద్రతా పోస్టుపై నవంబర్ 11న ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. అప్పటి నుంచి ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు తీవ్రంగా గాలిస్తున్నాయి.

లతీఫ్ భట్ ఎవరు.?

లతీఫ్ భట్ కుల్గాం జిల్లాకు చెందిన వ్యక్తి. కళాశాల చదువును మానేసి, ఆ తర్వాత స్థానికంగా కార్పెంటర్ పనిచేశాడు. 2025 నవంబర్‌లో అకస్మాత్తుగా ఆచూకీ లేకుండా పోయాడు. ఆ తర్వాత లష్కరే తోయిబాలో చేరినట్లు తెలిసింది. ఈ ఉగ్ర సంస్థకు రెసిస్టెన్స్ ఫ్రంట్ , కాశ్మీర్ రివల్యూషనరీ ఆర్మీ వంటి ఉగ్ర గ్రూపులు ప్రాక్సీలుగా పనిచేస్తున్నాయి. లతీఫ్ దక్షిణ కాశ్మీర్‌లోని వివిధ ప్రాంతాల్లో ఉగ్రవాద కార్యకలాపాలు చేస్తున్నట్లు భద్రతా బలగాలు భావిస్తున్నాయి.

జూలై 2026లో షోపియాన్‌లో జరిగిన భద్రతా ఆపరేషన్ నుంచి తృటిలో తప్పించుకున్నాడు. ఆ సమయంలో లతీఫ్‌కు జాకీర్ అహ్మద్ ఘనీతో సంబంధాలు ఉన్నాయి. ఈ ఘనీని జూలై 2026లో భద్రతా బలగాలు హతమార్చాయి.

6 రోజులుగా గాలింపు, 600 అనుమానితుల విచారణ..

నవంబర్ 11న కుల్గాం సీఆర్పీఎఫ్ క్యాంపుపై దాడి తర్వాత భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం తీవ్రంగా గాలిస్తున్నాయి. ప్రభావిత ప్రాంతాలను దిగ్బంధించి, ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తున్నారు. అనుమానితుల కదలికల్ని పసిగట్టడానికి, ఉగ్ర స్థావరాలు గుర్తించడానికి, ఆయుధ నిల్వల్ని గుర్తించడానికి డ్రోన్లు, జాగిలాలు, మెటల్ డిటెక్టర్లతో గాలింపు చేపట్టారు. 600 మందికి పైగా అనుమానితుల్ని విచారించారు.

డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణమే
ప్రధాని మోదీ లక్ష్యం

హైదరాబాద్ నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్

దేశ భవిష్యత్తుకు పెను సవాలుగా మారిన డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కంకణం కట్టుకున్నారని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. కింగ్ కోఠిలోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో 'జైన్ జాగృతి సెంటర్' ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాండప్ కామెడీ , కాన్సెప్చువల్ షో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న మన దేశంలో మాదకద్రవ్యాలు యువశక్తిని నిర్వీర్యం చేస్తూ వారిని పక్కదారి పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాన్ని గుర్తించిన ప్రధాని మోదీ డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించారని తెలిపారు. గతంలో ఆర్టికల్ 370, 'సర్జికల్ స్ట్రైక్'.. తరహాలోనే ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలను తీసుకొని విజయవంతం చేసిన మోదీ గారు, ఇప్పుడు దేశం నుంచి డ్రగ్స్‌ను పూర్తిగా తరిమికొట్టే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రధాని పిలుపు మేరకు, డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో భాగంగా ఈ నెల 25, 26, 27 తేదీల్లో హైదరాబాద్ నగరంలో 'నషా ముక్త్ భారత్' పేరిట మూడు రోజుల పాటు భారీ అవగాహన నడక (హైదరాబాద్ వాక్) నిర్వహిస్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం జరిగే ఈ బృహత్తర కార్యక్రమంలో యువత, నగర ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



ప్రజాస్వామ్యంపై భారత్‌కు పాఠాలా?: ఇటలీ నేత వ్యాఖ్యలపై స్వదేశంలోనే విమర్శలు





హైదరాబాద్‌లో జరిగిన భారత్ సమిట్‌లో ఇటలీ వామపక్ష పీఈసీ నేత జియాకోమో ఫిల్‌బెక్ మాట్లాడుతూ.. 'ఓట్ చోర్ గద్దీ చోడ్' అని వ్యాఖ్యానించడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ క్రమంలోనే తమ దేశ నేత వ్యాఖ్యలను ఇటలీ అధికార పక్ష నాయకురాలు డెబోరా బెర్గామిని ఖండించారు. 97కోట్ల మంది పౌరులకు ఓటు వేసే అవకాశం కల్పిస్తున్న దేశానికి (భారత్‌కు).. ప్రజాస్వామ్యంపై ఉపన్యాసం ఇవ్వాల్సిన అవసరం లేదని చురకలంటించారు. భారత్‌లో ఏమైనా సమస్యలు వస్తే పరిష్కరించడానికి ఆ దేశానికి సొంత ప్రజాస్వామ్య సంస్థలు, న్యాయవ్యవస్థ ఉన్నాయని పేర్కొన్నారు.

''ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికీ తమ వాదనలు వినిపించే స్వేచ్ఛ ఉంటుంది. అయితే, ఈ క్రమంలో చేసే ఆరోపణలకు వారు తగిన ఆధారాలు చూపించగలగాలి. ఇక, ఇతర దేశాల రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం అనుచితం. అదీనూ మిత్రదేశాల విషయంలో ఈ విధంగా చేయడం సరైన చర్య కాదు' అని డెబోరా బెర్గామిని వెల్లడించారు.

ఇది వీసా నిబంధనల ఉల్లంఘనే..

మరోవైపు, ఇటలీ వామపక్ష పీఈసీ నాయకుడు జియాకోమో ఫిల్‌బెక్ వీసా నిబంధనలను ఉల్లంఘించినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈవీసా పోర్టల్ ద్వారా పొందిన కాన్ఫరెన్స్ వీసాపై భారత్‌కు వచ్చిన విదేశీ పౌరులకు ఇక్కడి రాజకీయాల్లో జోక్యం చేసుకునే అధికారం లేదని స్పష్టం చేశాయి. ఇది వీసా నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నాయి. ఇక, ఫిల్‌బెక్ వ్యాఖ్యలను కేంద్రమంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు తప్పుబట్టారు. భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ రాజకీయ నాయకులు జోక్యం చేసుకొనేలా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రోత్సహిస్తున్నారని కేంద్రమంత్రులు మండిపడ్డారు.

పూజకు ముందే ప్రసాదం తిన్నందుకు కుమార్తెను కొట్టిన తల్లి.. ఆ చిన్నారి మృతి





పాట్నా: ప్రసాదం కోసం తయారు చేసిన ఆహార పదార్థాన్ని పూజకు ముందే ఒక చిన్నారి తిన్నది. ఆగ్రహించిన తల్లి, తన కుమార్తెను కొట్టింది. తీవ్ర అస్వస్థతకు గురైన ఆ బాలిక మరణించింది. ఈ నేపథ్యంలో ఆ చిన్నారి తల్లిని పోలీసులు అరెస్ట్ చేశారు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఉత్తర భారత్‌లోని పలు రాష్ట్రాల్లో ఛఠ్ పూజలు నిర్వహిస్తున్నారు. కుటుంబ సభ్యులు, పిల్లల శ్రేయస్సుతో పాటు సౌభాగ్యం, దీర్ఘాయువు కోసం ఈ పూజను ఆచరిస్తారు.

కాగా, ఆదివారం రీనా కుమారి అనే మహిళ ఛఠ్ పూజ కోసం నైవేద్య పదార్థాలను సిద్ధం చేస్తున్నది. నాలుగేళ్ల కుమార్తె సుహాని కుమారి, ప్రసాదం కోసం తయారు చేసిన ఒక ఆహార పదార్థాన్ని తిన్నది. ఆగ్రహించిన తల్లి రీనా ఆ చిన్నారిని కొట్టింది. ఆ వెంటనే ఆ బాలిక ఆరోగ్యం క్షీణించింది. ఆ చిన్నారిని చికిత్స కోసం ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌కు తీసుకెళ్లారు. పరీక్షించిన డాక్టర్లు సుహాని అప్పటికే మరణించినట్లు ధృవీకరించారు.

మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చిన్నారి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు. కుమార్తె మరణానికి కారణమైన ఆ చిన్నారి తల్లి రీనాను పోలీసులు అరెస్ట్ చేశారు. పోస్ట్‌మార్టం నివేదిక అందిన తర్వాత, పోలీస్ విచారణ పూర్తయ్యాక ఆ చిన్నారి మరణానికి కారణం ఏమిటన్నది స్పష్టమవుతుందని పోలీస్ అధికారి తెలిపారు.

అయితే ఛఠ్ పూజ రోజున కుమార్తెను కోల్పోవడంపై ఆ చిన్నారి తండ్రి రాజు పాశ్వాన్ తీవ్ర వేదనకు గురయ్యాడు. తన కుమార్తె లేని ఈ పండుగకు ఇక ఎలాంటి అర్థం లేదని వాపోయాడు. తన భార్యకు కఠిన శిక్ష పడాలని అతడు డిమాండ్ చేశాడు. తన జీవితంలో ఆమె అవసరం లేదన్నాడు. మిగిలిన ఇద్దరు పిల్లలను తానే స్వయంగా పెంచుకుంటానని అతడు చెప్పాడు.

కాగా, రాజు పాశ్వాన్, రీనా కుమారి దంపతులకు ముగ్గురు పిల్లలు. ఏడేళ్ల శివానీ కుమారి, నాలుగేళ్ల సుహాని కుమారి, ఏడాదిన్నర వయసున్న రాజా కుమార్ ఉన్నారు. అయితే రెండో కుమార్తె సుహాని మరణంతో ఆ కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది.

భారత్ హైఅలర్ట్.. పాక్ చేతికి త్వరలో లక్ష ఎఫ్‌పీవీ డ్రోన్లు..!



ఆపరేషన్ సిందూర్‌లో భారత్ క్షిపణి, ఎయిర్ డిఫెన్స్ సామర్థ్యాల దెబ్బకు కుదేలైపోయిన పాక్ .. ఇప్పుడు తన ఆయుధ సంపత్తిని పెంచుకుంటోంది. ఈ క్రమంలో భాగంగా తన మిత్రదేశమైన తుర్కియే నుంచి ఏకంగా లక్ష మెర్కుట్ ఎఫ్‌పీవీ (ఫస్ట్‌పర్సన్ వ్యూ) డ్రోన్ల కొనుగోలుకు మూడేళ్ల ఒప్పందంపై సంతకాలు చేసింది. దీంతో పలు మానవరహిత మిలిటరీ వ్యవస్థలను పాకిస్తాన్ ఏఆర్టీసీ కొనుగోలు చేయనుందని ఉలుసఉన్మా, డిఫెన్స్ బ్లాగ్‌లు పేర్కొన్నాయి.

ఈ ఒప్పందం ప్రకారం పది ఆల్టైన్ మానవ రహిత హెలికాప్టర్లు, 25 డుమ్‌రుల్ మినీ హెలికాప్టర్లు, 500 డీఎల్‌ఈ లాయిటరింగ్ మ్యూనిషన్, 250 కోర్గాన్ గ్రౌండ్ వ్యవస్థలు పాకిస్తాన్‌కు చేరనున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం పాకిస్తాన్‌లో వీటి తయారీ ఫ్యాక్టరీలను కూడా ఏర్పాటు చేయనున్నారు.

పాక్ కొనుగోలు చేయనున్న మెర్కుట్ ఎఫ్‌పీవీ డ్రోన్ల రేంజి 8 కిలోమీటర్లు. ఇవి గాల్లో 20 నుంచి 30 నిమిషాలు ప్రయాణించగలవు. దీనిలో అమర్చిన వార్ హెడ్‌లో విరజిమ్మేందుకు వీలుగా 1,000 వరకు 3 ఎంఎం స్టీల్ బాల్స్ ఉంటాయి. డ్రోన్ పేలిన తర్వాత 20 మీటర్ల రేడియస్‌లో విధ్వంసం సృష్టిస్తాయి.

ఇక అల్టైన్ మానవ రహిత హెలికాప్టర్లు దాదాపు 200 కిలోల పేలుడు పదార్థాలను దాడులకు తీసుకెళ్లగలవు. దీనిలో దాడి చేయాల్సిన లక్ష్యం వంటివి ప్రోగ్రామ్ చేస్తే అది అటానమస్‌గా పనిచేస్తుంది. థర్మల్ విజన్ వ్యవస్థలు, నైట్ విజన్ టెక్నాలజీని దీనిలో వాడారు. ఇక డుమ్‌రుల్ వ్యవస్థను షార్ట్ రేంజి నిఘా, దాడి ఆపరేషన్లకు వినియోగిస్తారు. 120 నిమిషాలు ఇది గాల్లో ఉండగలదు. ఇప్పటికే పాక్‌తుర్కియే కలిసి 5వ తరం ఫైటర్ జెట్లు తయారు చేయాలని నిర్ణయించాయి. క్షేత్రస్థాయిలో వీటికి తిరుగులేదు..!

యుద్ధాల్లో రీపర్లు, బైరక్తర్ల పేర్లు తరచూ వినిపించినా.. క్షేత్రస్థాయిలో కీలక దాడులకు ఎఫ్‌పీవీ డ్రోన్లనే అత్యధికంగా వాడుతున్నారు. ఎఫ్‌పీవీ అంటే ఫస్ట్‌పర్సన్ వ్యూ డ్రోన్లు. వీటి ముందు భాగంలో ఓ కెమెరా ఉంటుంది. ఇది చిత్రీకరించిన దృశ్యాలను ఆపరేటర్ ఎఫ్‌పీవీ గాగుల్స్ లేదా వీఆర్ఎక్స్ మానిటర్లు ధరించి.. యుద్ధరంగాన్ని నేరుగా చూస్తాడు. వారికి యుద్ధ రంగంలో ఉన్నట్లే అనిపిస్తుంది. పైలట్ చేతిలోని రిమోట్‌తో దీనిని నియంత్రిస్తూ టార్గెట్‌ను గుర్తించి.. నిర్ధరించి దాడి చేస్తారు. ఇక ఈ డ్రోన్ల మోటార్ల వేగంలో మార్పులు చేసుకుంటే.. అవసరమైనట్లు దీనిని కదలించవచ్చు. దీనిలో పెద్దగా సెన్సర్లు ఉండవు.. నియంత్రణ ఆపరేటర్ చేతిలో ఉంటుంది. పైలట్లు నేరుగా యుద్ధ రంగంలోకి అడుగుపెట్టకుండా దాదాపు కనీసం 2 కిలోమీటర్ల నుంచి 8 కిలోమీటర్ల దూరంలో నుంచి దీనిని అపరేట్ చేయవచ్చు. దీంతో మోర్టార్లు, కాల్పుల నుంచి ఆపరేటర్లు బయటపడొచ్చు. ఆపరేటర్ రహస్య బంకర్‌లో దాక్కొని యాంటెనాను బయటపెడితే చాలు.. మిగిలిపని రిమోట్‌గా జరిగిపోతుంది.

ఉక్రెయిన్, రష్యా దేశాలు సైనిక కొరత, నష్టాన్ని తగ్గించుకునేందుకు వీటిని విపరీతంగా వాడుతున్నాయి. ఈ డ్రోన్ ధర 500 అమెరికన్ డాలర్ల (రూ.47,000) కంటే తక్కువగానే ఉంటుంది. చాలా చౌకగా ప్రత్యర్థిని ముప్పుతిప్పలు పెట్టొచ్చు. ఈ డ్రోన్ విడిభాగాలు సివిలియన్ మార్కెట్లో తేలిగ్గా లభిస్తాయి. కొన్ని రకాల ఎఫ్‌పీవీ డ్రోన్లు జామింగ్‌ను తట్టుకునేలా అతిపల్చటి వైర్లను కూడా వాడుతున్నారు.

ఉక్రెయిన్, రష్యా యుద్ధంలో వినియోగించిన డ్రోన్ల సంఖ్య భారీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ ఒక్కటే మిలియన్ల కొద్దీ ఉత్పత్తి చేస్తోంది. 2025లో దాని సైన్యానికి 30 లక్షల డ్రోన్లు ఇచ్చింది. ప్రస్తుతం ఈ యుద్ధంలో రోజువారీ దాడుల్లో దాదాపు 60శాతం వీటి ద్వారానే జరుగుతున్నట్లు సమాచారం. ఒక దశలో ఉక్రెయిన్ ఒక్క నెలలోనే 80 వేల దాడులు చేసిందంటే అర్థం చేసుకోవచ్చు.

బిల్కిస్ బానో కేసులో ఇద్దరు దోషులకు సుప్రీంకోర్టు బెయిల్..!

బిల్కిస్ బానో కేసు లో దోషులుగా తేలిన వారిలో ఇద్దరికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆ ఇద్దరు వ్యక్తులకు విధించిన యావజ్జీవ కారాగార శిక్షను నిలిపివేసి బెయిల్ ఇచ్చింది. ఆ ఇద్దరు ఇప్పటికే 17 ఏళ్లకుపైగా జైలులో గడిపారని, వారి అప్పీలులో పరిగణనలోకి తీసుకోవాల్సిన వాస్తవ, చట్టపరమైన అంశాలు ఉన్నాయని కోర్టు పేర్కొన్నది. 2017 మేలో బాంబే హైకోర్టు వారికి విధించిన యావజ్జీవ కారాగార శిక్షను సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది.

అయితే ఆ తీర్పును సవాల్ చేసిన దోషులు బిపిన్‌చంద్ జోషి, ప్రదీప్ మోధియాలకు అక్టోబర్ 28న సుప్రీంకోర్టు ఉపశమనం కల్పించింది. వారికి బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ఆదేశాలు ఇచ్చింది. పిటిషనర్స్‌లో ఒకరైన జోషి తీవ్రమైన వైకల్యంతో ఉన్నారనే విషయాన్ని కూడా ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. అయితే నేరాల తీవ్రతను, ట్రయల్ కోర్టు, హైకోర్టుల ఏకగ్రీవ తీర్పులను ఉటంకిస్తూ ప్రభుత్వ తరఫు న్యాయవాది కేసు విచారణ సందర్భంగా దోషుల బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకించారు.

అయితే దోషుల తరఫు న్యాయవాది పిటిషనర్స్‌లో ఒకరి పేరు ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టులో లేదని, నేరం జరిగిన దాదాపు మూడేళ్ల తర్వాత అతడిని ఇరికించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. గత విచారణల సందర్భంగానూ, అత్యాచార ఆరోపణలపై బాధితురాలు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలోనూ, వైద్య పరీక్షల సమయంలో డాక్టర్ ముందు నమోదు చేసిన వాంగ్మూలంలోనూ ఆ ఇద్దరు పిటిషనర్ల పేర్లను పేర్కొనలేదని డిఫెన్స్ లాయర్ వెల్లడించారు. ఆ ఇద్దరికి కేసుతో ఎలాంటి ప్రత్యక్ష సంబంధం ఆపాదించబడలేదని, ఘటన జరిగిన సమయంలో వారు గుంపులో ఉండి ఉండవచ్చనేది మాత్రమే వారికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక సాక్ష్యమని తెలిపారు.

కాగా గతంలో బిల్కిస్ బానో కేసులో దోషులుగా తేలిన 11 మందికి శిక్ష తగ్గించి విడుదల చేశారు. బిల్కిస్ బానో ఈ శిక్షా తగ్గింపును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దాంతో శిక్షను తగ్గించే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని పేర్కొన్న కోర్టు.. దోషులైన 11 మందిని రెండు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. దాంతో దోషులు లొంగిపోయారు. అలా లొంగిపోయిన వారిలో ఇప్పుడు బెయిల్ పొందిన ఇద్దరు కూడా ఉన్నారు. కాగా బిల్కిస్ బానోపై అత్యాచారం జరిగినప్పుడు ఆమె వయస్సు 21 ఏళ్లు. అప్పుడు ఆమె ఐదు నెలల గర్భిణి కూడా. నాగు ఆమె కుటుంబసభ్యులలో ఏడుగురు హత్యకు గురయ్యారు. వారిలో బిల్కిస్ మూడేళ్ల కుమార్తె కూడా ఉన్నది.



ఝార్ఖండ్‌లో ఆల్చిప్పల విప్లవం

ముత్యాల సాగు సాంకేతికతలో ఝార్ఖండ్ రైతులు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారు. ఆ రాష్ట్ర మత్స్యశాఖ కృషితో అన్ని జిల్లాల్లో ముత్యాల సాగు జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం హజారీబాగ్ ప్రాంతాన్ని ప్రత్యేక ముత్యాల క్లస్టరుగా అభివృద్ధి చేస్తోంది. ముత్యాల పునరుత్పత్తి ప్రక్రియను (పెర్ల్ బ్రీడింగ్) ఝార్ఖండ్ దిగ్విజయంగా అమలు చేస్తోంది. ఇక్కడి రైతులు కొత్త పద్ధతిలో ఆల్చిప్ప లోపల ఎలాంటి న్యూక్లియస్ (ప్రత్యేకమైన గింజ) వాడకుండా మాంటిల్ గ్రాఫ్ట్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. దిల్లీలోని 'ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్'లో ఈ సాగుపై ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంటోంది.





చైనా చేతికి చిప్ దొరక్కుండా.. అమెరికాతో చేతులు కలిపిన భారత్..!

చైనా చేతికి అత్యాధునిక శక్తిమంతమైన కంప్యూటర్ చిప్స్ అందకుండా అమెరికా ఓ బలమైన వ్యూహాన్ని సిద్ధం చేస్తోంది. దీనిలో భారత్ కూడా కీలక భాగస్వామిగా మారింది. ఈ విషయాన్ని అంతర్జాతీయ పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించింది. ఇప్పటికే ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్‌ను ఓ మహిళతో హనీట్రాప్ చేసి లక్షల కొద్దీ అత్యాధునిక చిప్‌స్‌ను చైనాకు తరలించడం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇలాంటి పరిస్థితులను కట్టడి చేసేందుకు అగ్రరాజ్యం ఈ చర్యలు చేపట్టింది.

ఈ క్రమంలోనే 'శాన్‌ఫ్రాన్సిస్కో డిక్లరేషన్ ఆన్ ది సెక్యూర్ ఫౌండేషన్ ఆఫ్ ఎండ్యూరింగ్ ప్రాస్పరిటీ' (శాన్‌ఫ్రాన్సిస్కో డిక్లరేషన్) పై భారత్ సంతకం చేసింది. దీనిలో అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, ఇజ్రాయెల్, యూకే, దక్షిణ కొరియా, ఖతార్, యూఏఈ కూడా భాగస్వాములుగా ఉన్నాయి. వచ్చే వారంలో జర్మనీ, ఐరోపా సమాఖ్య, నెదర్లాండ్స్, స్వీడన్ కూడా ఇందులో చేరనున్నాయి.

పాక్స్ సిలికాలో ఇదో ముందడుగు..

ఇప్పటికే ఏఐ పంపిణీ వ్యవస్థలో చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి అమెరికా చేపట్టిన పాక్స్ సిలికా ఒప్పందంలో భారత్ కూడా సంతకం చేసింది. సెమీకండెక్టర్లు, క్రిటికల్ మినరల్స్, అత్యాధునిక తయారీ విధానాలు, ఎనర్జీ ఇన్ఫ్రాస్ట్రక్చర్, డేటా సెంటర్ల వంటివి దీని పరిధిలోకి వస్తాయి. వాస్తవానికి కంప్యూటర్ చిప్స్ డిజైన్ ఓ దేశంలో, తయారీ మరో దేశంలో, సరఫరా ఇంకో దేశం నుంచి జరుగుతుండటంతో వీటిపై నియంత్రణ కష్టమైపోయింది. అందుకే అమెరికా ఈ ఒప్పందం చేసుకొంది. భారత్ ఇప్పుడీ చిప్స్ తయారీపై దృష్టి పెట్టింది. తాజా ఒప్పందంతో ప్రపంచ పంపిణీ వ్యవస్థలో మన దేశం కీలక పాత్ర పోషించనుంది. దేశీయ కంపెనీలు నమ్మకమైన సరఫరా గొలుసులో కీలక పాత్ర పోషించే అపకాశం లభిస్తుంది.

లష్కరే ఉగ్రవాది లతీఫ్ భట్ హతం



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఇవాళ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ఎదురుకాల్పుల్లో లష్కరే ఉగ్రవాది లతీఫ్ భట్ హతమయ్యాడు. మరో ఉగ్రవాదిని భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. గడిచిన వారం కుల్గాంలో సీఆర్పీఎఫ్ బలగాలపై ఉగ్రవాదులు దాడి చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ గ్యాంగ్‌లో లతీఫ్ భట్ ఉన్నాడు. ఆర్మీ, భద్రతా దళాలు ఎన్‌కౌంటర్ ప్రదేశాన్ని సీజ్ చేశాయి. ఆర్మీతో పాటు జేకే స్పెషల్ ఆపరేషన్ గ్రూపు ఎలైట్ దళాలు తాజా ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాయి.

ఉగ్రవాది భట్.. కుల్గాం నివాసితుడు. పాకిస్థానీ ఉగ్రవాదులతో కలిసి అతను పనిచేస్తున్నాడు. దక్షిణ కశ్మీర్‌లోని హైడౌట్ ప్రాంతాల్లో అతను తిరుగుతున్నట్లు గుర్తించారు. ఓవర్‌గ్రౌండ్ వర్కర్లతో అతనికి నెట్‌వర్క్ ఉన్నది. 2026లో ఉగ్రదాడుల్లో అతను నిందితుడిగా ఉన్నాడు. అనంత్‌నాగ్‌లోని లాల్ చౌక్ ఏరియాలో ఓ కానిస్టేబుల్‌ను చంపిన కేసు, కుల్గాంలో జూలై 31న శరణార్థి హత్య కేసులో భట్ నిందితుడిగా ఉన్నాడు.

నవంబర్ 11న కుల్గాంలో సీఆర్పీఎఫ్ పై దాడి చేసిన తర్వాత ఇద్దరు ఎస్పీవోలను ఉగ్రవాదులు హతమార్చారు. వరుసగా రెండు దాడి ఘటనలు చోటుచేసుకోవడంతో కశ్మీర్‌లో మళ్లీ ఉగ్రవాదం పెరిగినట్లు ఆరోపణలు వచ్చాయి.

వ్యాపారి భలే చిట్కా.. కొనొద్దంటూనే.. కొనిపిస్తూ..



చిన్న పిల్లలకు ఏది వద్దని చెబుతామో అదే కావాలని మారాం చేస్తారు. కొంత మంది పెద్దవాళ్లలోనూ ఈ మొండి ధోరణి ఉంటుంది. దక్షిణ కొరియా రాజధాని సియోల్ టవర్ వద్ద దుకాణం నడుపుతున్న 'స్కార్ఫ్ మ్యాన్' సరిగ్గా ఇదే రివర్స్ సైకాలజీని తన వ్యాపారంలో తెలివిగా వాడుకుంటున్నాడు. రీల్స్‌తో ఆన్‌లైన్‌లో పాపులరైన అతడికి ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షకుపైగా ఫాలోవర్లు ఉన్నారు. దక్షిణ కొరియా సంస్కృతిలో స్కార్ఫులకు (ఉత్తరీయాలకు) చాలా ప్రాధాన్యం ఉంటుంది. తాను విక్రయించే స్కార్ఫులపై ఇతడు వీడియోలు చేస్తుంటాడు. ''ఇవి బొత్తిగా నాసిరకం అసలు కొనొద్దు. అయినా ఇప్పుడివి అవసరమా''.. ఇలా ఉంటాయి ఆ వీడియోలు. మధ్యమధ్యలో అతడు మాట్లాడే చమత్కారాలకు విపరీతమైన అభిమానులు ఉన్నారు. అందుకే అతణ్ని ఓసారి చూద్దామని ఆ చిన్న దుకాణానికి వినియోగదారులు పోటెత్తుతున్నారు. ఇటీవల అతడికి వచ్చిన స్టాకు కేవలం 24 గంటల్లో హాట్‌కేకులా అమ్ముడుపోయింది. భలే ఉంది కదూ.. ఈ వ్యాపారి చిట్కా!





డేటా సెంటర్లకు నీళ్లు ఆపండి!

రాష్ట్రంలో ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయాన్ని ఎల్‌నినో తీవ్రంగా దెబ్బతీసింది. వర్షా భావం, అడుగంటిపోతున్న భూగర్భ జలాలు, ఖాళీ అవుతున్న రిజర్వాయర్లు రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులను సృష్టిస్తున్నాయి. ఇప్పటికే పెసర, మినుము, సోయాబీన్ వంటి పంటలు కోతకు వస్తుండగా, మిగిలిన పంటలు నీరందక ఎండిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో బావులు, బోర్లు ఎండిపోవడంతో పాటు విద్యుత్ కోతలు సర్వసాధారణమయ్యాయి. యూనిట్‌కు పది రూపాయలు చెల్లించి కొందామన్నా మార్కెట్‌లో విద్యుత్ లభించని పరిస్థితి ఉందని ప్రభుత్వమే ప్రకటించడం పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతోంది. రాష్ట్ర వ్యవసాయానికి ఆధారమైన నైరుతి రుతుపవనాల కాలంలో వర్షపాతం తీవ్రంగా పడిపోయింది. ఈ రుతుపవనాల సాధారణ వర్షపాతం 740.6 మిల్లీమీటర్లు కాగా, గత సంవత్సరం జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు 988.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కానీ ఈ ఏడాది అదే కాలంలో 615.5 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 16 జిల్లాలు మాత్రమే సాధారణ వర్షపాతాన్ని నమోదు చేయగా, ఏకంగా 17 జిల్లాల్లో 20శాతం నుంచి 59 శాతం వరకు లోటు వర్షపాతం నమోదైంది. గతేడాది సెప్టెంబర్ 30 నాటికి రాష్ట్రంలోని ప్రధాన రిజర్వాయర్లలో 848.77 టీఎంసీల నీరు ఉండగా, ఈ ఏడాది అది 475.57 టీఎంసీలకు పడిపోయింది.

ఉపరితల నీటి లభ్యత తగ్గడంతో రైతులు బోర్లపై విపరీతంగా ఆధారపడ్డారు. దీనికి తోడు నీటి వినియోగం ఎక్కువగా ఉండే వరి, పత్తి పంటలను విస్తృతంగా సాగు చేయడంతో భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా సగటు భూగర్భ జలమట్టం గత ఏడాది ఆగస్టులో 5.78 మీటర్లు ఉండగా, ఈ ఏడాది ఆగస్టు నాటికి 7.87 మీటర్లకు పడిపోయింది.

ఈ ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గింది. రాష్ట్ర సాధారణ సాగు విస్తీర్ణం 1,32,38,446 ఎకరాలు కాగా, ఈసారి 1,25,85,426 ఎకరాలకు పరిమితమైంది. వరి సాధారణ సాగు విస్తీర్ణం 65,95,645 ఎకరాలు కాగా, గతేడాది ఖరీఫ్‌లో 67,33,484 ఎకరాల్లో సాగై, ఈసారి 56,79,969 ఎకరాలకు అంటే దాదాపు 9 లక్షల ఎకరాలకు పైగా తగ్గింది. ధాన్యాల మొత్తం సాగు విస్తీర్ణం 72,48,771 ఎకరాలకు గాను 63,12,526 ఎకరాల్లో (87శాతం) మాత్రమే సాగైంది. నూనెగింజల సాగు 4,47,585 ఎకరాల సాధారణ విస్తీర్ణానికి గాను 3,96,597 ఎకరాలకు పరిమితమైంది.

రాబోయే యాసంగి (రబీ) సీజన్‌లో వరి వంటి నీరు ఎక్కువగా అవసరమయ్యే పంటలను సాగు చేయడం తీవ్ర ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీటి లభ్యతను బట్టి డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా తక్కువ నీటితో పండే జొన్న, సజ్జ, రాగి వంటి చిరుధాన్యాలు, శనగ, పెసర వంటి పప్పుధాన్యాలు, ఆముదం, వేరుశనగ వంటి నూనెగింజల ఆరుతడి పంటలను మాత్రమే వేయాలి. మరోవైపు ప్రభుత్వం శాస్త్రీయ అవగాహన లేకుండా ప్రోత్సహిస్తున్న ఆయిల్ పామ్ సాగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఒక ఆయిల్ పామ్ చెట్టుకు రోజుకు 250 నుంచి 300 లీటర్ల నీరు, ఏటా 1500 నుంచి 1800 మి.మీ వర్షపాతం అవసరం. కరువు సమయంలో కొత్తగా ఆయిల్ పామ్ నాటితే 90శాతానికి పైగా లేత మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉంది.

ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి, కేంద్రానికి నివేదికలు పంపి ఎన్‌డీఆర్‌ఎఫ్ నిధులతో పాటు రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు కేటాయించాలి. ఇతర మౌలిక వసతుల కాంట్రాక్టర్లకు ఇచ్చే నిధులను కరువు పీడిత గ్రామాలకు మళ్లించాలి. రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని వెంటనే అమలులోకి తేవాలి. ఖరీఫ్‌లో సగటు దిగుబడులు పడిపోయిన రైతులందరికీ బీమా పథకం కింద నష్ట పరిహారం అందించాలి. గత ఆరు సీజన్లుగా పంటల బీమా పథకం లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి వీలుగా కౌలు రైతులను కూడా ప్రభుత్వం తక్షణమే గుర్తించాలి.

ఈ సీజన్‌లో పంటల సగటు దిగుబడులు బాగా తగ్గిన రైతులతో పాటు కూరగాయల రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి. కౌలు రైతులతో సహా, పంటలు ఎండిపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి. వరి, పత్తి లాంటి ప్రధాన పంటలకు 2026లో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం నిర్ణయించిన రుణ పరిమితిలో 50శాతం వరకూ రైతులకు పరిహారంగా అందించాలి. కౌలు రైతుల గుర్తింపు కోసం 2011 అధీకృత సాగుదారుల చట్టాన్ని అమలు చేయాలి. వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తున్న మహిళా రైతులను గుర్తించడానికి మహారాష్ట్ర తరహాలో ప్రత్యేక చట్టాన్ని తేవాలి. పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలకు మద్దతు ధర దక్కేలా ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. యాసంగికి ఆరుతడి విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలి. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చూడడంతో పాటు పశువుల మేతను సరఫరా చేయాలి.

వలసలను నివారించడానికి ఉపాధి హామీ పనులను తక్షణమే విస్తృతంగా ప్రారంభించాలి. ఎక్కువ మందికి పనులు కల్పించడానికి వీలుగా చిన్న, సన్నకారు రైతులకు, గ్రామీణ మౌలిక వసతులైన గిడ్డంగులు, డ్రయ్యింగ్ యార్డులు, స్కూల్ భవనాలు, లాంటి మౌలిక వసతుల మేలు జరిగేలా ఈ సీజన్‌లో ఉన్న ప్రత్యేక పరిస్థితి దృష్ట్యా కొత్త పనులను ఉపాధి హామీ పథకానికి జోడించాలి. రైతుల, స్వయం సహాయక బృందాల బ్యాంకు అప్పుల వాయిదాలను ప్రభుత్వం ఒక ఏడాది పాటు వాయిదా వేసి, వడ్డీలను మాఫీ చేయాలి.

ఇప్పటికీ మిషన్ భగీరథ పథకం గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. చాలా చోట్ల ఈ ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందడం లేదు. మిషన్ భగీరథ పూర్తి స్థాయి మంచి నీటి పథకం. ఈ పథకం అమలులోని సమస్యలను పరిష్కరించడానికి, తగిన స్థాయిలో తాగునీటిని ప్రజలకు సరఫరా చేయడానికి ప్రభుత్వం పూనుకోకపోవడం వల్ల, ప్రజలు ఎంతో డబ్బు వెచ్చించి నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఇది ఆయా కుటుంబాలపై పెద్ద ఆర్థిక భారాన్ని మోపుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రాజెక్టులలో నీటి కొరత ఉన్నందున మిషన్ భగీరథ నీటిని ఇథనాల్, కోకాకోలా, డేటా సెంటర్లు వంటి పరిశ్రమలకు మళ్లించకుండా, కేవలం ప్రజల తాగునీటికి, ఆరుతడి పంటలకు మాత్రమే వినియోగించాలి.



స్థానిక స్వపరిపాలనకు అడ్డంకులెన్నో!

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తాలు ఖరారైన ఈ సమయంలో, తెలంగాణలో త్వరలో రెండోదశ మున్సిపల్ ఎలక్షన్లు జరగనున్న నేపథ్యంలో- మూడంచెల పాలనావ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠపరచాలన్న 73, 74 రాజ్యాంగ సవరణల లక్ష్యం ఎంతవరకు నెరవేరిందో పరిశీలించడం సముచితం. ప్రజాస్వామ్యమంటే సమానత్వం... జీవితంలో పురోగమించడానికి అందరికీ సమాన అవకాశాలు లభించడం. అధికారం, ఆర్థిక వనరులపై ఎవరో కొద్దిమంది గుత్తాధిపత్యం చలాయించే పరిస్థితి లేకుండా పాలన వికేంద్రీకృతమైతేనే- విధాన రచన, జనహిత కార్యక్రమాల అమలులో ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం పెరిగి సమ్మిళిత అభివృద్ధి సాధ్యపడుతుంది. అందుకోసమే ఏర్పాటైన స్థానిక సంస్థలు ఉత్సవ విగ్రహాలవుతుండటంతో ప్రజాకాంక్షలకు ఎక్కడా విలువ దక్కట్లేదు. నిధులు, విధులు, అధికారాల బదిలీలో దశాబ్దాలుగా సవతితల్లి ప్రేమ చూపిస్తున్న ప్రభుత్వాల కారణంగా



ప్రజాసమస్యలను పరిష్కరించడానికి గ్రామ పంచాయతీలూ పురపాలికలకు శక్తి చాలట్లేదు. దాంతో కనీస మౌలిక వసతులకైనా నోచుకోని దుర్భర పరిసరాల్లో ఈసురోమంటూ బతకాల్సిన దారుణావస్థ సామాన్య జనానికి తప్పట్లేదు!

కేవలం ఎన్నికల నిర్వహణతోనే స్థానిక స్వపరిపాలనా దర్శాలు సాకారం కావు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, పారిశుద్ధ్యం మొదలు మంచినీటి సరఫరా వరకు అన్నింటినీ గమనిస్తూ, పౌరసేవల్లో లోపాలను గుర్తిస్తూ, వాటిని సత్వరం పరిహరించడానికి తగినంత సిబ్బంది, వనరులు పంచాయతీలు, పురపాలక సంఘాలకు ఉండాలి. ఉదాహరణకు అమెరికా, చైనాల్లోని మొత్తం సర్కారీ ఉద్యోగుల్లో మూడింట రెండొంతుల మంది స్థానిక ప్రభుత్వాలకు చెందినవారే. మనదేశ యంత్రాంగంలో మాత్రం అటువంటి వారి సంఖ్య పదిశాతానికి కాస్త ఎక్కువంతే! నిధుల విషయంలోనూ అదే దుస్థితి. 1961లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సొంత పన్ను రాబడుల వాటాలు జీడీపీలో వరసగా 5.5, 2.6శాతాలుగా ఉండేవి. 2019కి వచ్చేసరికి అవి 11, 6.4శాతాలకు పెరిగాయి. అదే కాలవ్యవధిలో పట్టణ స్థానిక సంస్థల పన్ను ఆదాయం మాత్రం 0.4శాతం నుంచి 0.3శాతానికి పడిపోయింది. కేంద్ర, రాష్ట్ర సర్కార్ల నుంచి వచ్చే నిధులపైనే పూర్తిగా ఆధారపడాల్సిన దుస్థితిలో స్థానిక సంస్థల స్వయంనిర్ణయాధికారం చెల్లనికాసు అవుతోంది. మున్సిపాలిటీలతో పోలిస్తే, సొంత రాబడి మార్గాలు ఇంకా తక్కువగా ఉన్న పంచాయతీల్లోనైతే చిన్న చిన్న ప్రజాపనులకూ సొమ్ములకోసం తడుముకోవాల్సి వస్తోంది. దాంతో జీవకళ కోల్పోతున్న పల్లెల నుంచి నగరాలకు వలసలు విపరీతమవుతున్నాయి!

స్థానిక సంస్థల ఎన్నికలంటే ఆయా ప్రాంతాల సమస్యలే ప్రముఖంగా చర్చకు రావాలి. గ్రామాభివృద్ధి, పట్టణ ప్రగతి ప్రణాళికలను ప్రజల ముందు ఉంచుతూ ఓట్లు అడగాలి. దానికి భిన్నంగా జాతీయ, రాష్ట్రస్థాయి అంశాలతో ప్రచారాన్ని హోరెత్తించడానికే పార్టీలు చాలావరకు పరిమితమవుతున్నాయి. దాంతో పల్లె, పట్టణ ప్రాంత ప్రజానీకం దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఇక్కట్లు అనేకం అలాగే కొనసాగుతున్నాయి. ఎక్కడికక్కడ పేరుకుపోతున్న చెత్త, కొద్దిపాటి వానలకే బురదమయమయ్యే రహదారులు, ఎప్పుడు వెలుగుతాయో తెలియని వీధిదీపాలు, కలుషిత జలాలు వంటివి జనజీవన ప్రమాణాలను దిగనాసిల్లజేస్తున్నాయి. ఈ అవ్యవస్థలో మార్పు వచ్చి ప్రజాస్వామ్య ఫలాలు గ్రామస్థాయి వరకు చేరాలంటే పంచాయతీరాజ్ సంస్థలకు నేరుగా రాజ్యాంగం నుంచే అధికారాలను దఖలుపరచాలి. వనరుల పంపిణీకి స్పష్టమైన పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలి. స్థానిక సంస్థల కార్యనిర్వాహక సామర్థ్యాలను బలోపేతం చేసే మౌలిక సంస్కరణలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుంకట్టాలి!

నీలేకని సలహాలో చిక్కులు

గత కొన్నేళ్లుగా విద్యార్థుల పాలిట పెను సమస్యగా మారిన ప్రశ్నపత్రాల లీక్‌ను అరికట్టడానికి ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని ఇటీవల చేసిన సూచనపై సహజంగానే విస్తృత చర్చ నడుస్తోంది. ఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రశ్నపత్రం రూపొందిన మరుక్షణం అది ఆర్థిక లబ్ధి కలిగించేదిగా మారుతుందని అభిప్రాయపడ్డారు. దాని బదులు డిజిటల్‌గా ప్రశ్నల నిధి రూపొందించి అవసరమైన సాంకేతికత ద్వారా ఆ నిధినుంచి పరీక్షకు కొన్ని గంటలముందు ప్రశ్నపత్రం రూపొందిస్తే లీక్‌ల సమస్య ఉండదన్నది ఆయన మాట. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకూ, అంతకుముందు దేశవ్యాప్తంగా విద్యార్థుల ఉద్యమానికీ దారితీసిన నీట్, ఇతర పోటీ పరీక్షల తాలూకు ప్రశ్నపత్రాల లీక్‌లను అరికట్టేందుకూ, పరీక్షల సంస్కరణలకూ నీలేకని నేతృత్వాన మొన్న జూలైలో ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ ఇంకా నివేదిక సమర్పించాల్సివుంది.



నీలేకని మాత్రమే కాదు... ఇటీవల కేంద్ర విద్యాశాఖకు అనుబంధంగా వుండే పార్లమెంటరీ స్థాయీ సంఘం కూడా ఇలాంటి సూచనే చేసింది. ఒకే మాదిరి ప్రశ్నలు తరచు పునరావృతంచేసే విధానమైనా, నిపుణులతో ప్రశ్నపత్రాల రూపకల్పనైనా పరీక్షకుండే విశ్వసనీయతకు విఘాతం కలిగిస్తున్నదని అభిప్రాయపడింది. ఇందుకు బదులు నేషనల్ టెస్టింగ్ ఏజ□ న్సీ (ఎన్‌టీఏ) భారీస్థాయిలో, విస్తృతంగా ప్రశ్నల నిధిని ఏర్పాటుచేసుకుని, దాన్ని ఎప్పటికప్పుడు నవీకరించటం వంటి కసరత్తు చేయాలని సూచించింది.

డిజిటల్ ఉపకరణాల సాయంతో ప్రశ్నల నిధినుంచి అప్పటికప్పుడు ప్రశ్నపత్రం రూపొందించి, నిపుణులు పరిశీలించాక పరీక్ష కేంద్రాల్లోని కంప్యూటర్లకు విడుదలచేస్తే సరిపోతుందని సంఘం సూచించింది. ఆ నిపుణుల్ని పరీక్ష సమయం పూర్తయ్యేవరకూ బయటికెళ్లకుండా చూస్తే సరిపోతుందని సలహా ఇచ్చింది. ప్రశ్నల నిధి ఏర్పాటుకు సాయంచేసినవారికి సైతం పరీక్షలో అవి వస్తాయో రావో తెలియవు గనుక లీక్ సమస్యే ఉండదని, ప్రశ్నపత్రాల రూపకల్పన, వాటి ముద్రణ, పరీక్ష కేంద్రాలకు పంపిణీ వంటి ప్రక్రియలో ఎక్కడో ఒకచోట లీక్‌లకు ఆస్కారం ఉంటుందన్నది దాని అభిప్రాయం.

ఇదంతా వినడానికి బాగానే అనిపిస్తుంది. కాకపోతే బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ, నమ్మకంగా పనిచేసే వ్యక్తులు ఏ స్థాయిలోనూ లేరని నీలేకని అయినా, స్థాయీ సంఘమైనా నిర్ధారణకు రావటం మన అధికారయంత్రాంగం వైఫల్యానికి అద్దం పడుతోంది. అసలు ముద్రణకెళ్లినప్పటినుంచి దాని బాధ్యతలు చూసేవారిలో 'ఎవరో' ఈ స్కాంకు పాల్పడుతున్నారన్న అభిప్రాయం నిజం కాదు. కోట్లాది రూపాయల రాబడి తెచ్చే ఈ లీకుల వెనక మాఫియా ఉంది. వాటితో కోచింగ్ సంస్థల సంబంధాలు, దీనంతటికీ రాజకీయ నేతల అండదండలు రహస్యం కాదు. లేనట్టయితే నిందితులు సులభంగా కేసుల్నించి ఎలా తప్పించుకుంటున్నారు? ప్రభుత్వం అనే అతి పెద్ద వ్యవస్థ గుప్పెడు మాఫియా ముఠాలను అదుపు చేయలేని నిస్సహాయస్థితిలో ఉందంటే... అందుకోసం కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో అప్పటికప్పుడు ప్రశ్నపత్రాల రూపకల్పనే దిక్కని భావిస్తే అది మన పాలనావ్యవస్థ తీరుకు అద్దం పడుతుంది.

మనకు దేశవ్యాప్తంగా లక్షన్నర పోటీ పరీక్ష కేంద్రాలున్నాయి. మహానగరాల్లో తప్ప ఎక్కడా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన ఇంటర్నెట్, విద్యుత్ సరఫరా సహా ఇతర ప్రాథమిక సౌకర్యాలు కూడా లేని వర్తమాన స్థితిలో గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులు కంప్యూటర్ వాడకంలో నైపుణ్యం సాధించగలుగుతారా? అంతంతమాత్రం ఆదాయాలతో బతికే బడుగు వర్గాల కుటుంబాలనుంచి వచ్చే పిల్లలకు ఈనాటికీ కంప్యూటర్లు అందుబాటులో లేవు. ఇలాంటి స్థితిలో పోటీ పరీక్షనాడు కొత్తగా కంప్యూటర్‌తో కుస్తీపట్టడం వారికి సౌకర్యంగా అనిపిస్తుందా? విద్యతోసహా అన్నిచోట్లా తీవ్ర అసమానతలు వర్ధిల్లేచోట మహానగరాల్లో సంపన్నుల పిల్లలు మాత్రమే ఈ పోటీ పరీక్షల్లో విజయం సాధించగలుగుతారు. ఇలాంటి విధానం అమల్లోకి తీసుకురావాలంటే దేశవ్యాప్తంగా మెరుగైన బ్యాండ్‌విడ్త్‌తో అన్ని విద్యాసంస్థలకూ ఇంటర్నెట్, ప్రతి విద్యార్థికీ కంప్యూటర్ సౌకర్యం లభించేలా చూడటం ముఖ్యం. వారికి పటిష్ఠమైన శిక్షణ అవసరం. ఆ సంగతి కేంద్రం గుర్తించాలి.

ఇంత అమానవీయ ఆలోచనా?

ఓపీ'ఎస్' అంటే ఆర్థిక అత్యయిక పరిస్థితే!' అన్న వ్యాసంలో (అక్టోబర్ 9, 2026) లోక్‌సత్తా వ్యవస్థాపకులు డా. జయప్రకాశ్ నారాయణ్ పచ్చి అబద్ధాలను అందంగా నగిషీలు చెక్కి, హృద్యమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారు. 'ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తించే పాత పెన్షన్ విధానం ఎంతో ప్రమాదకరమైనది' అంటూ దానివలన దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతుంది అన్న వ్యాఖ్యలు వారు ఉల్లేఖించిన అబద్ధాలలో ప్రధానమైనవి. వారు సెలవిచ్చినట్టుగానే దేశ జనాభాలో ప్రభుత్వోద్యోగులు 3శాతం అనుకుంటే వారికిచ్చే పెన్షన్ డబ్బులు సాలీనా కొన్ని వందల కోట్ల రూపాయలకు మించవు. కానీ, పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించిన వివరాల ప్రకారం, 11 ప్రభుత్వ రంగ బ్యాంకులలో కోటి రూపాయల కంటే ఎక్కువ రుణాలు తీసుకొని తిరిగి చెల్లించని మొత్తం డబ్బు రూ.29 లక్షల కోట్లు. 'నేను చెప్పినవన్నీ వాస్తవాలు' అని రాసుకొచ్చిన జయప్రకాశ్ నారాయణ్ ఈ వాస్తవాల గురించి పట్టించుకోరు. కానీ కొన్ని వందల కోట్లు మాత్రమే ఖర్చయ్యే పెన్షన్ల వల్ల రాష్ట్ర అప్పుల భారం పెరిగిపోతుందని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.



'ఎన్పీఎస్/ సీపీఎస్‌లో మేం పెట్టిన డబ్బులు ఏమవుతా' యని ఉద్యోగులు ఆందోళన చెందుతారని అంటూనే, అవి ఎక్కడికీ పోవని జేపీ హామీ ఇస్తున్నారు. ఉద్యోగస్థుల, పెన్షనర్ల ముందున్న బ్యాంకర్ల, ఆర్టీసీ కార్మికుల అనుభవాలు చూస్తుంటే ఈయన భరోసా పిల్లికి ఎలుక సాక్ష్యం అన్న సామెతను గుర్తుకు తెస్తున్నది. బ్యాంక్ ఉద్యోగులు చెల్లించే ప్రావిడెంట్ ఫండ్ మొత్తాన్ని పెన్షన్ ఫండ్‌గా మారుస్తారు. వారు రిటైర్ అయిన తర్వాత పెన్షన్‌ను ఆ ఫండ్ లోంచి చెల్లిస్తారు. ప్రతి ప్రభుత్వరంగ బ్యాంక్ ఆధీనంలో వేల, లక్షల కోట్ల రూపాయల పెన్షన్ ఫండ్ జమ అయి ఉన్నది. ఉదాహరణకు ఎస్బీఐలో రూ.1,25,806.37 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంకులో రూ.46,731.79 కోట్లు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రూ. 26,720.88 కోట్లు పెన్షన్ ఫండ్ కింద జమ అయి ఉన్నాయి. ఇలా 12 ప్రభుత్వ రంగ బ్యాంకులలో నిల్వ ఉన్న పెన్షన్ ఫండ్ వివరాలు పార్లమెంటుకు తెలుసు. వేల, లక్షల కోట్ల రూపాయలు పెన్షన్ ఫండ్‌లో నిల్వ ఉన్నా పదవీ విరమణ పొందిన బ్యాంకు ఉద్యోగులకు పెన్షన్ పెంపు ఉండదు. దశాబ్దాలుగా అరకొర పెన్షన్‌తో జీవితాలు వెళ్లబుచ్చుతున్నారు.

దేశవ్యాప్తంగా ఆర్టీసీ, బీహెచ్ఈఎల్, హెచ్ఏఎల్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలు అయిదు వేల దాకా ఉంటాయి. వాటిల్లో పనిచేసి రిటైర్ అయిన వారి పరిస్థితి మరీ అధ్వానం. ఉదాహరణకు ఆర్టీసీలో పెద్ద మొత్తంలోనే పెన్షన్ ఫండ్ ఉంది. అదంతా కార్మికులుగా ఉద్యోగాలు చేస్తున్నప్పుడు దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్. కానీ, ఆర్టీసీలో పనిచేసి పదవీ విరమణ పొందిన లక్షలాది ఉద్యోగులు, కార్మికులు పొందే పెన్షన్ కేవలం కనిష్ఠంగా ఒక వెయ్యి రూపాయలు, ఆపైన ఉంటుంది. అధికారిగా రిటైర్ అయితే గరిష్ఠంగా నాలుగు వేల రూపాయలు ఉంటుంది. ఇటీవల పదవీ విరమణ పొంది, కొత్త పెన్షన్ పథకం కింద పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ ఉద్యోగి ఒకరు ఉద్యోగుల ధర్నా శిబిరం దగ్గర కుటుంబ పోషణ నిమిత్తం పళ్లీలు, బఠాణీలు అమ్ముకుంటున్న దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనికి జయప్రకాశ్ నారాయణ్ ఏమి సమాధానం చెపుతారు? పేదల పిల్లలకు సరైన చదువు అందకపోవడానికి, పేద ప్రజల జీవితాలలో అంధకారం అలుముకోవడానికి కారణం ప్రభుత్వ ఉద్యోగులే అని నెపం వారి మీద మోపి, రాజకీయ నాయకులలో నిర్ణయాత్మక పటిమ లేకపోవడం, అధికార గణంలో చిత్తశుద్ధి, పట్టుదల లేకపోవడం వంటి అసలు కారణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు జేపీ గారు. భారతీయుల సగటు ఆయుర్దాయం 72.7 సంవత్సరాలు. కొంతమంది పెన్షనర్లు కొంత ఎక్కువ కాలం జీవించవచ్చు. ఏమైనా రిటైర్మెంట్ తర్వాత వారు జీవిత చరమాంకానికి చేరుకున్నట్లే కదా. వారి జీవితాలలో పనిచేయగలిగే సామర్థ్యం ఉన్న కాలమంతా ప్రభుత్వ సేవలోనే కదా వారు గడిపింది. ప్రభుత్వ సేవ అంటే ప్రజాసేవనే కదా. ప్రజలలో ఒక చిన్న సమూహమైన ఈ వృద్ధ పెన్షనర్ల పట్ల జేపీ గారికి అంత ద్వేషభావం, వారిని ముసలితనంలో రోడ్ల పైనే వదిలివేయాలన్న అమానవీయ ఆలోచన ఎందుకో అర్థం కాదు.

కెపాసిటీ బిల్డింగ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు వాయిదా వేయాలి

అనంతపురం నవంబర్ 16 అనంత జనశక్తి న్యూస్



కెపాసిటీ బిల్డింగ్ రాష్ట్ర స్థాయి రెసిడెన్షియల్ శిక్షణ తరగతులు వాయిదా వేయాలని ఎస్టీయూ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షుడు నీలూరి రమణారెడి కోరారు. ఈ నెల 17 నుంచి 21 వరకు ప్రాథమిక పాఠశాలల్లో 3 నుంచి 5 తరగతులు బోధించే ఉపాధ్యాయులకు, డీ.ఆర్. పీలుగా ఎన్నికైన వారికి గుంటూరులో శిక్షణ ఇవ్వాలని విద్యా శాఖ ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు వివరించారు. అయితే ప్రస్తుతం డీ.ఆర్. పీ లుగా డి ఆర్ పి లు గా ఎన్నికైన వారు సోమవారం నుంచి జరుగుతున్న సెన్సస్ ట్రైనర్లుగా శిక్షణలో ఉన్నారని తెలిపారు. పాఠశాలల్లో ఎస్.ఏ 1 పరీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పీ.ఓలుగా ఉత్తర్వులు అందుకొని, మొదటి విడత శిక్షణ కూడా పూర్తి చేసుకొని, 21 నుంచి మొదలయ్యే రెండో విడత శిక్షణకు హాజరు కావాలని అధికారుల నుంచి ఉత్తర్వులు అందాయని వెల్లడించారు. ఈ పరిస్థితులలో కెపాసిటీ బిల్డింగ్ రాష్ట్ర స్థాయి రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

బ్రహ్మసముద్రంలో వైఎస్సార్‌సీపీకి ఎదురుదెబ్బ..



- టీడీపీలోకి నాలుగు కుటుంబాలు

కళ్యాణదుర్గం నవంబర్ 16 జనశక్తి న్యూస్

బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి మరియు బొమ్మగానిపల్లి తండాకు చెందిన నాలుగు వైఎస్సార్‌సీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి అధికార తెలుగుదేశం పార్టీలో చేరాయి.సోమవారం ప్రజావేదిక వేదికగా జరిగిన కార్యక్రమంలో, కళ్యాణదుర్గం శాసనసభ్యులు (ఎమ్మెల్యే) అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో వీరు పసుపు కండువా కప్పుకుని అధికారికంగా టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన ప్రముఖులు: కేశవ నాయక్, పాండు నాయక్,కిషోర్ నాయక్, రంగస్వామి ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వారందరికీ సాదరంగా పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం కుటుంబంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక టీడీపీ నాయకులు కూడా పాల్గొన్నారు.

విడాకులు తీసుకున్న తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జున

- లాటరీ టైకూన్ ఫ్యామిలీతో తెగిన బంధం

- 14 ఏళ్ల తమ బంధానికి ముగింపు

- ఆధవ్ సంతోషంగా ఉండాలని కోరుకున్న డైసీ

తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జున , ఆయన భార్య డైసీ మార్టిన్ విడాకులు తీసుకున్నారు. 14 ఏళ్ల తమ వైవాహిక బంధానికి ముగింపు పలుకుతున్నట్లు డైసీ సోమవారం ప్రకటించారు. లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ కుమార్తె అయిన డైసీ ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. '14 ఏళ్లపాటు ఒకరి జీవితాల్లో మరొకరు భాగమైన తర్వాత.. స్నేహితులుగా, జీవిత భాగస్వాములుగా, తల్లిదండ్రులుగా జీవితంలోని పలు అధ్యాయాలను కలిసి దాటుతూ..ప్రేమ, అవగాహన, మార్పులతో నిండిన ప్రయాణంగా తమ వివాహ బంధం సాగింది'' అని డైసీ తెలిపారు. విడిపోవాలని ఆధవ్ అర్జున, తాను పరస్పరం నిర్ణయించుకున్నామని ఆమె చెప్పారు.

భార్యాభర్తలుగా విడిపోయినప్పటికీ.. తల్లిదండ్రులుగా తమ బాధ్యతను నిర్వర్తిస్తామని.. పిల్లల ఆనందం, వారి బాగోగుల విషయంలో తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తామని.. వారే తమకు తొలి ప్రాధాన్యమని డైసీ తెలిపారు.ఆధవ్ అర్జున పట్ల తనకు ఎప్పటికీ గౌరవ భావం ఉంటుందని.. తను సంతోషంగా, ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నానని.. ఆయన విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు డైసీ తెలిపారు. విడిపోతున్న వేళ.. తమ పరిస్థితిని అర్థం చేసుకొని తమ గోప్యతను గౌరవించాలని ఆమె నెటిజన్లను కోరారు.

తమిళనాడు సీఎం విజయ్‌కు సన్నిహితుడైన ఆధవ్ అర్జున టీవీకే కీలక నేతల్లో ఒకరు. విజయ్ కేబినెట్లో ఆయన పబ్లిక్ వర్క్స్, క్రీడల శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఆయన భార్య అయిన డైసీ మార్టిన్ వ్యాపారవేత్త. అరైజ్ ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ క్యాపిటల్ ప్రయివేట్ లిమిటెడ్ అనే కంపెనీకి ఆమె మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

డైసీ మార్టిన్ తండ్రి శాంటియాగో మార్టిన్ లాటరీ కింగ్‌గా గుర్తింపు పొందారు. ఆయనకు తమిళనాడులోని అన్ని రాజకీయ పార్టీలతోనూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. మార్టిన్ తమిళనాడులోని ప్రధాన రాజకీయ పార్టీలైన డీఎంకే, అన్నాడీఎంకు ఎన్నికల ముందు భారీగా విరాళాలు ఇచ్చారు. ఆయన భార్య లీమా రోజ్ తమిళనాడులోని లాల్‌గుడి నియోజకవర్గం నుంచి అన్నాడీఎంకే తరపున అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

ఆధవ్ అర్జున వివరాలు..

ఆధవ్ అర్జున విషయానికి వస్తే.. 2014 నుంచి డీఎంకే ఎన్నికల వ్యూహాల్లో కీలకంగా వ్యవహరించారు. ప్రశాంత్ కిశోర్‌కు చెందిన ఐప్యాక్ సంస్థను డీఎంకేకు పరిచయం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 2023లో వీసీకేలో చేరిన ఆధవ్.. 2024 డిసెంబర్లో ఆ పార్టీకి రాజీనామా చేసి తర్వాతి నెలలో విజయ్ పార్టీలో చేరారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నైలోని విళివాక్కం నుంచి డీఎంకే అభ్యర్థి కార్తీక్ మోహన్‌పై ఆయన 17 వేల ఓట్ల తేడాతో గెలుపొందారు. టీవీకే ఎన్నికల ప్రచార నిర్వహణ ప్రధాన కార్యదర్శిగానూ ఆయన వ్యవహరిస్తున్నారు. జాతీయ స్థాయిలో బాస్కెట్ బాల్ క్రీడాకారుడైన అర్జున..బాస్కెట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడయ్యారు. తమిళనాడు ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగానూ ఆయన పని చేస్తున్నారు.

92 వేల మంది రైతులు, టీచర్లకు భారీ ఊరట

తమిళనాడులో రైతులు, ఉపాధ్యాయులకు భారీ ఊరట కల్పించేలా సంచలన నిర్ణయం తీసుకున్నారు ముఖ్యమంత్రి విజయ్.. తమ డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ఆందోళనలు చేసిన రైతులు, ఉపాధ్యాయులపై గతంలో నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని విజయ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో 92 వేల మందికి పైగా రైతులు, ఉపాధ్యాయులకు ప్రయోజనం కలగనుంది.

2021 మే నుంచి 2026 ఏప్రిల్ వరకు నమోదైన కేసులను ప్రభుత్వం పరిశీలించింది. ఈ క్రమంలో మొత్తం 600 కేసులను గుర్తించి వాటిని ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. శాంతియుత నిరసనల్లో పాల్గొన్న వారిపై నమోదైన కేసులను ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఏళ్లుగా కేసులను ఎదుర్కొంటున్న వారికి ఊరట లభించనుంది. సెప్టెంబర్ 2వ తేదీన తమిళనాడు అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి విజయ్ ఇచ్చిన హామీ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఉపసంహరణ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది రైతులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకోనున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో తృటిలో తప్పిన పెను ప్రమాదం

కళ్యాణదుర్గం నవంబర్ 16, అనంత జనశక్తి: న్యూస్

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రసిద్ధ కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఉదయం పూట తీవ్ర ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా బడికి వస్తున్న సమయంలో, పాఠశాల ప్రాంగణంలో ఉన్న ఒక పెద్ద పురాతన చెట్టు ఒక్కసారిగా కూలి ప్రహరీ గోడపై పడింది. అదృష్ట వశాత్తు ఆ సమయంలో ఆ ప్రాంతంలో విద్యార్థులు గానీ, ఉపాధ్యాయులు గానీ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ పెను ప్రమాదం తప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

సమస్య తీవ్రత మరియు స్థానికుల ఆందోళన:

పాఠశాల ఆవరణలో మరియు రహదారికి ఆనుకుని ఉన్న అనేక చెట్లు గత కొంతకాలంగా అత్యంత ప్రమాదకరంగా మారామని స్థానికులు చెబుతున్నారు. వర్షాకాలం లేదా బలమైన ఈదురుగాలులు వీచినప్పుడు ఇవి ఎప్పుడు కూలుతాయోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర భయాందోళనల మధ్యే తరగతులకు హాజరవుతున్నారు. పాఠశాల సమీపంలో ప్రమాదకరంగా ఉన్న ఈ పెద్ద చెట్లను, ఎండుకొమ్మలను వెంటనే తొలగించాలని గతంలో పలుమార్లు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ, అధికారుల స్పందనలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని విమర్శలు వస్తున్నాయి.

అధికారులకు విజ్ఞప్తి:

ఈ ఘటనతోనైనా విద్యాశాఖ అధికారులు మరియు మున్సిపల్ యంత్రాంగం కళ్లు తెరవాలని ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాలు ముంచుకురాకముందే, పట్టణంలోని అన్ని పాఠశాలల పరిసరాల్లో ఉన్న ప్రమాదకరమైన చెట్లను, పాత కొమ్మలను వెంటనే తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అంతా కోరుతున్నారు.



అంగన్‌వాడీ కేంద్రాల పాల ధర పెంపు

అమరావతి, నవంబర్ 16, అనంతజనశక్తి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్‌వాడీలకు సరఫరా చేసే పాల ధరల్ని పెంచేందుకు సీఎం చంద్రబాబు ఆమోదించారు. లీటర్ పాలపై రూ.9 పెంచేందుకు అనుమతి వచ్చింది. ప్రస్తుతం కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్)కు అంగన్‌వాడీ కేంద్రాలకు పాల సరఫరా చేసినందుకు లీటర్‌కు రూ.54.60 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. ఈ ధర సరిపోవడంల లేదని.. పెంచాలని ఆ సంస్థ కోరింది. ధర పెంపుపై నాలుగు నెలలుగా ఏపీడీడీసీఎఫ్ (ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ సంస్థ)కు, కేఎంఎఫ్‌కు మధ్య చర్చలు జరుగుతున్నాయి.

గత నెలలో ఏపీ ప్రభుత్వం లీటర్‌పై రూ.5 పెంచేందుకు అనుమతించగా.. కేఎంఎఫ్ ఒప్పుకోలేదు. తాజాగా మరోసారి చర్చించి.. లీటర్‌కు రూ.9 పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖలో ఈ ఫైల్ ఉంది.. రెండు రోజుల్లో ఆమోదం లభించే అవకాశం ఉందంటున్నారు. రాష్ట్రంలోని 55,547 అంగన్‌వాడీ కేంద్రాల్లో 23.50 లక్షల మంది చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పాలు అందజేస్తున్నారు. ఏపీడీడీసీఎఫ్.. కేఎంఎఫ్ నుంచి 200 మి.లీ., 500 మి.లీ., లీటర్ టెట్రా ప్యాకెట్లలో పాలను సేకరించి అందిస్తోంది.

అంగన్‌వాడీలకు అందించే పాలకు సంబంధించి నెలకు మొత్తం దాదాపు రూ.38 కోట్లు ఖర్చవుతుందని చెబుతున్నారు. తాజాగా రూ.9 పెంచాలని నిర్ణయం తీసుకోవడంతో ఏడాదికి దాదాపు రూ.75 కోట్ల వరకు అదనంగా వ్యయం అవుతుందని చెబుతున్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలకు పాల సరఫరాకు ఏడాదికి రూ.456 కోట్లు ఖర్చు అవుతున్నాయి.. తాజాగా ధర పెంచడంతో మొత్తం వ్యయం రూ.531 కోట్లు కానుంది.

నవజాత శిశు వారోత్సవాలు ప్రారంభం

మరోవైపు నవజాత శిశు వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) ఆధ్వర్యంలో ఆరోగ్య పరిరక్షణ, నిరంతర వైద్య సేవలు, సంపూర్ణ ఆరోగ్యంతో ఎదుగుదల లక్ష్యంగా ఈ నెల 21 వరకు నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా తక్కువ బరువుతో పుట్టిన పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు జరిపిస్తారు. శిశువుల ఆరోగ్య వివరాలను శైశవ్ యాప్‌లో నమోదు చేసి వారి ఆరోగ్య స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తారు.



పంచాయతీ ఎన్నికల రెండో దశకు నోటిఫికేషన్

అమరావతి, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రెండో దశ నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సోమవారం అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. నవంబర్ 29న పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

రెండో దశ పంచాయతీ ఎన్నికలు పూర్తి షెడ్యూల్ :

నవంబర్ 18 నుంచి 20 వరకు : ఆయా పంచాయతీల్లో అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ.

నవంబర్ 21 : ఉదయం 8 గంటల నుంచి అందిన నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ నిర్వహిస్తారు.

నవంబర్ 22 : తిరస్కరణకు గురైన నామినేషన్లపై అభ్యర్థులు సాయంత్రం 5 గంటల వరకు అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు.

నవంబర్ 23 : వచ్చిన అప్పీళ్లను అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారు.



నవంబర్ 24 : పోటీ నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు మధ్యాహ్నం 3 గంటల వరకు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు.

నవంబర్ 24 (మధ్యాహ్నం 3 గంటల తర్వాత) : ఉపసంహరణ గడువు ముగిసిన వెంటనే బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు.

నవంబర్ 29 (ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు) : పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు.

నవంబర్ 29 (మధ్యాహ్నం 2 గంటల నుంచి) : పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రారంభించి ఫలితాలను ప్రకటిస్తారు. ఫలితాల వెల్లడి అనంతరం అదే రోజు ఉపసర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేస్తారు.

నవంబర్ 30 : ఏవైనా కారణాలతో పోలింగ్ నిలిచిపోయిన లేదా అవసరమైన ప్రాంతాల్లో రీపోలింగ్ నిర్వహించి.... ఆ తర్వాత ఫలితాలను వెల్లడిస్తారు.

రెండో దశ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌లో విశాఖపట్నం జిల్లాకు మినహాయింపు ఇచ్చారు. ఈ దశలో విశాఖ జిల్లాలో ఎన్నికలు నిర్వహించడం లేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. రాబోయే మూడో దశ ఎన్నికల్లో భాగంగా విశాఖపట్నం జిల్లాలోని నాలుగు మండలాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. నోటిఫికేషన్ వెలువడటంతో గ్రామాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పాటు రాజకీయ సందడి ఒక్కసారిగా వేడెక్కింది.

విజయ డెయిరీ ఛైర్మన్ ఎన్నిక చెల్లదు

అమరావతి, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విజయ డెయిరీ ఛైర్మన్ ఎన్నిక చెల్లదని కీలక తీర్పు ఇచ్చింది. విజయ డెయిరీ ఛైర్మన్‌తో పాటు మరో నలుగురు బోర్డు డైరెక్టర్ల ఎన్నిక కూడా చెల్లదని తెలిపింది. నిబంధనల ప్రకారం.. పది మంది కోరం సభ్యులు ఉండాల్సిన సమయంలో ఎనిమిది మంది హాజరు కావడంతో ఈ ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పింది. పోటీ చేసిన అభ్యర్థులను అనర్హులుగా తేలుస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విజయ డెయిరీ బోర్డు ఛైర్మన్‌గా 'దాసరి బాలవర్ధన్‌రావు' ఎన్నిక చెల్లదని హైకోర్టు తీర్పుఇచ్చింది. ఈ ఎన్నికలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విజయ డెయిరీ ఛైర్మన్ ఎన్నిక చెల్లదని హైకోర్టు తీర్పు ఇవ్వడం ఆసక్తికర రంగా మారింది..విజయ డెయిరీ బోర్డు సమావేశం నిర్వహించే అవకాశం ఉందంటున్నారు.విజయ డెయిరీ ఛైర్మన్‌తో పాటు మరో నలుగురు బోర్డు డైరెక్టర్ల ఎన్నిక



పై హైకోర్టులో పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. విజయ డెయిరీ ఛైర్మన్ పదవి విషయంలో మొదటి నుంచి హైడ్రామా నడిచింది. చలసాని ఆంజనేయులు 2019 నుంచి గత ఏడేళ్లుగా విజయ డెయిరీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. అలాగే ఛైర్మన్ పదవి కోసం నామినేషన్ వేయొద్దని టీడీపీ అధిష్టానం చలసాని ఆంజనేయులకు సూచించింది. ఆయన మాత్రం నామినేషన్ దాఖలు చేశారు..దీంతో టీడీపీ అధిష్టానం నామినేషన్ ఉపసంహరించుకోవాలని సూచించింది. ఆయన నామినేషన్ వెనక్కు తీసుకుంటానని చెప్పి తీసుకోకపోవడంతో విజయ డెయిరీ ఛైర్మన్‌గా రెండు రోజుల క్రితం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ క్రమంలో చలసాని ఆంజనేయులు, ఆయన కుమార్తెను మంత్రులు కొల్లు రవీంద్ర, పార్థసారథి కలిసి మాట్లాడారు. పార్టీ కావాలా, పదవి కావాలా అని నిర్ణయించుకోవాలని సూచించినట్లు ప్రచారం జరిగింది. ఆయన ఆ తర్వాత ఆరోగ్యం బాలేదని ఆస్పత్రిలో చేరారు. అయితే ఆయన ఆస్పత్రి బెడ్‌పై నుంచి విజయ డెయిరీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. విజయ డెయిరీ ఛైర్మన్, బోర్డు డైరెక్టర్ పదవుల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. తనకు పార్టీ ముఖ్యమని, అధిష్టానం ఆదేశాలను గౌరవిస్తానన్నారు. విజయ డెయిరీ ఛైర్మన్ పదవిని గన్నవరం మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకట బాలవర్ధనరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈలోగా ఏపీ హైకోర్టులో పిటిషన్లు దాఖలు కాగా.. కీలక తీర్పు వచ్చింది. మొత్తం మీద విజయ డెయిరీ ఛైర్మన్ పదవి వ్యవహారం ఆసక్తికరంగా మారింది.

రాష్ట్ర పండగగా రామోజీరావు జయంతి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పద్మవిభూషణ్ స్వర్గీయ రామోజీరావు జయంతిని ఇకపై ప్రతి ఏటా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున అధికారికంగా "రాష్ట్ర పండుగ"గా నిర్వహించనున్నట్టు సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. తెలుగు జాతికి, రాష్ట్రానికి ఆయన అందించిన సేవలను చిరస్మరణీయం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్టు సీఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు. విజయవాడలోని బీఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో రామోజీరావు 90వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ప్రతిష్ఠాత్మక 'రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవంలో సీఎం మాట్లాడారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో జర్నలిజం, అగ్రికల్చర్, మహిళా సాధికారత సహా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన తొమ్మిది మంది ప్రముఖులకు అవార్డులను ప్రదానం చేసి సత్కరించారు. ఈ అవార్డులు సాధించిన వారికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విలువలకు కట్టుబడి పనిచేయడం రామోజీరావుకే సాధ్యమైందని చంద్రబాబు కొనియాడారు. రాత్రి ఎన్ని టీవీల్లో వార్తలు చూసినా... ఉదయం ఈనాడు పత్రిక చూస్తేనే జనం వార్తను నిర్ధారించుకునే స్థాయి క్రెడిబిలిటీని ఆయన సాధించారని ప్రశంసించారు. ఆధారాలు ఉంటే తనపై కూడా వార్తలు రాయాలని జర్నలిస్టులకు స్వేచ్ఛనిచ్చారని తెలియజేశారు. అదేవిధంగా ఏపీ రాజధానికి అమరావతి అనే పేరు వెనుక రామోజీరావు పరిశోధన ఉందని, పూర్తి చారిత్రక, శాస్త్రీయ ఆధారాలతో ఆయన ఆ పేరును సూచించారని చంద్రబాబు తెలిపారు. దానికి ప్రజల పూర్తి ఆమోదం లభించిందన్నారు. రాజధాని నిర్మాణానికి రూ.10 కోట్లు, కరోనా సమయంలో రెండు రాష్ట్రాలకు చెరో రూ.10 కోట్లు ఇవ్వడంతో పాటు.. హుద్‌హుద్, సునామీ విపత్తుల సమయంలో ప్రజల పక్షాన నిలిచిన ఆయన దాతృత్వాన్ని గుర్తు చేసుకున్నారు. అలాగే సిద్ధాంతం కోసం రాజీలేని పోరాటం చేసిన రామోజీరావు లైఫ్ యువతకు ఆదర్శమని అన్నారు. ఆయన ఆస్తులతో పాటు సమాజ హితం కోసం నిలబడే గొప్ప బాధ్యతను ఇచ్చారని రామోజీ కుటుంబ సభ్యులకు చంద్రబాబు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, రామోజీ గ్రూప్ సంస్థల ఎండీ కిరణ్ పాల్గొన్నారు.

'నో ఫ్లైయింగ్ జోన్' అమలు విజయవాడలో అమిత్ షా పర్యటన

పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విజయవాడ పర్యటన నేపథ్యంలో నగర పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. శాంతిభద్రతల పరిరక్షణ, వీవీఐపీ భద్రతను దృష్టిలో ఉంచుకుని నగరంలోని కీలక ప్రాంతాలలో 'నో ఫ్లైయింగ్ జోన్'అమలు చేస్తున్నట్లు ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ రాజ శేఖర బాబు ప్రకటనలో వెల్లడించారు.

ఈ పర్యటనలో భాగంగా సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ కళా వేదిక, దాని చుట్టుపక్కల ప్రాంతాలను పోలీసులు పూర్తిగా నిషేధిత పరిధిలోకి తీసుకువచ్చారు. నేడు కేంద్ర హోంమంత్రి పర్యటన పూర్తయ్యే వరకు ఈ ప్రాంతాల్లో ఆంక్షలు కఠినంగా అమల్లో ఉంటాయి. ఈ సమయంలో ఆకాశంలో ఎటువంటి డ్రోన్లు, రిమోట్ కంట్రోల్ మైక్రో-లైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, పారాగ్లైడర్లు, హాట్ ఎయిర్ బెలూన్లు లేదా ఇతర ఎగిరే వస్తువులను ఎగురవేయడం పూర్తిగా నిషేధించారు.

పోలీసు శాఖ నుంచి ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా ఈ నిబంధనలను అతిక్రమించి డ్రోన్లు లేదా ఇతర ఎగిరే పరికరాలను వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 223 తో పాటు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్ట్ నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా.. నిబంధనలకు విరుద్ధంగా ఎగురవేసిన పరికరాలను తక్షణమే స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

అత్యంత కీలకమైన కేంద్ర మంత్రి పర్యటన కావడంతో నగర ప్రజలందరూ భద్రతా కారణాలను అర్థం చేసుకుని పోలీసు శాఖకు పూర్తి స్థాయిలో సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. నిషేధిత ప్రాంతాల్లో ఆంక్షలను గౌరవిస్తూ శాంతిభద్రతల నిర్వహణలో భాగస్వాములు కావాలని నగర వాసులను కోరారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో
ధర్మవరం విద్యార్థుల సత్తా



- జాతీయ స్థాయి పోటీలకు నలుగురు క్రీడాకారుల ఎంపిక.

శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్ :

పట్టణంలోని జీ.వీ.ఈ జెడ్పీ హెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజయవాడ గన్నవరంలోని మల్లికార్జున ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో నవంబర్ 13 నుంచి 15 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ధర్మవరం విద్యార్థులు పలు పతకాలు సాధించారు. 9వ తరగతి విద్యార్థులు వి. సింధు మైనస్ 36 కేజీల విభాగంలో, ఎస్. డమరేశ్వరి మైనస్ 48 కేజీల విభాగంలో, ఎన్. చైత్ర మైనస్ 57 కేజీల విభాగంలో బంగారు పతకాలు సాధించారు. బి. ప్రణవి సిల్వర్ మెడల్, ఎన్. సిద్ధార్థ బ్రాంజ్ మెడల్ సాధించారు. బంగారు, రజత పతకాలు సాధించిన క్రీడాకారులు డిసెంబర్ 12 నుంచి 16 వరకు లక్నోలో జరగనున్న జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారు.

విద్యార్థుల ప్రతిభపై హెడ్‌మాస్టర్ సుమన, పీడీ స్వరూప, జూడో కోచ్ ఎస్. ఇనాయత్ భాషా, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులకు స్పోర్ట్స్ కోటా ప్రయోజనాలు లభిస్తాయని, క్రీడలు ధైర్యం, ఆత్మరక్షణతోపాటు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం..
నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



- విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి గ్రంథాలయాలు దోహదం

శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్ :

పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు విజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎన్. సుందరేశ్వరరావు సూచించారు. ధర్మవరం పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన అధ్యక్షతన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.....గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడంలో, సమాజ అభివృద్ధికి అవి కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు నిత్యం పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు.కళాశాల గ్రంథాలయ అధికారి మహేందర్‌రావు మాట్లాడుతూ గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిలయాలు మాత్రమే కాకుండా విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి దోహదపడే విజ్ఞాన కేంద్రాలని పేర్కొన్నారు. పుస్తకాలు, జర్నల్స్‌తో పాటు డిజిటల్ వనరులు, ఆన్‌లైన్ సమాచార సేవలను వినియోగించుకోవడం ద్వారా విద్యార్థులు విస్తృత జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆదినారాయణ, డాక్టర్ శివశంకర్, డాక్టర్ పర్వీన్, పావని తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్-44పై రోడ్డు ప్రమాదం..
గుర్తు తెలియని వ్యక్తి మృతి

- ఎస్‌వీఐటీ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో ఘటన.. మృతుడి వివరాల కోసం పోలీసుల ఆరా

రాప్తాడు నవంబర్ 16 అనంత జనశక్తి న్యూస్



రాప్తాడు మండల పరిధిలోని జాతీయ రహదారి-44పై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఎస్‌వీఐటీ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో గుర్తు తెలియని వాహనం రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఆచూకీతో పాటు మృతుడి వివరాలను గుర్తించేందుకు రాప్తాడు పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడి ఫొటోలో ఉన్న వ్యక్తిని ఎవరైనా గుర్తించినా, అతనికి సంబంధించిన వివరాలు తెలిసినా వెంటనే రాప్తాడు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌కు సమాచారం అందించాలని పోలీసులు ఒక ప్రకటనలో కోరారు.

బొమ్మపర్తి సర్పంచ్ అభ్యర్థిగా టీడీపీ బలపరిచిన
చిట్టిబాల నారాయణమ్మ నామినేషన్

రాప్తాడు నవంబర్ 16 అనంత జనశక్తి న్యూస్

రాప్తాడు మండలం బొమ్మపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ బలపరిచిన చిట్టిబాల నారాయణమ్మ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల స్వీకరణలో భాగంగా రెండో రోజు ముందుగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు గొట్లూరు విశ్వనాథ్ రెడ్డి, దాసరి నరసప్ప, చింతమేకల నరసింహుడు, ఎర్రినగప్ప, మల్లకలవ చెన్నారెడ్డి, అక్కులరెడ్డి, ఆదినారాయణ రెడ్డితో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీగా బయలుదేరారు. అనంతరం అభ్యర్థి చిట్టిబాల నారాయణమ్మ,కు పార్టీ తరపున బలపరిచిన గొట్లూరు విశ్వనాథ్ రెడ్డితో కలిసి రిటర్నింగ్ అధికారి కే. కృష్ణకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థి తనయుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలు, ఆశీస్సులతో చిట్టిబాల నారాయణమ్మ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి తమ అభ్యర్థిని ఆశీర్వదించి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



అర్హులైన పేదలకు చేయూత..

- మేడ్చల్ నియోజకవర్గంలో 6,681 కొత్త పింఛన్లు

మేడ్చల్ నవంబర్ 16,అనంత జనశక్తి న్యూస్



రాష్ట్రంలో చాలా ఏళ్ల తర్వాత కొత్తగా 4.63 లక్షల వివిధ రకాల చేయూత పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో బంధన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పింఛన్ల పంపిణీ కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ.114 కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. మేడ్చల్ జిల్లాలో కొత్తగా 25,553 పింఛన్లు మంజూరు కాగా, మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో 6,681 మందికి పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు.అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళలు రాష్ట్రవ్యాప్తంగా గౌరవంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీతో పాటు రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తూ పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, కలెక్టర్ మనూ చౌదరి, జోనల్ కమిషనర్ విజయేందర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటిపై సర్కార్ భరోసా!

- దశాబ్దాల నిరీక్షణకు తెర.. 7 లక్షల మందికి ఇంటి పట్టాల వాపసు
- 2014కు ముందు ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఊరట
- జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్:నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్



2014కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇందిరమ్మతో పాటు వివిధ ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల కింద ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇళ్ల నిర్మాణం కోసం బ్యాంకుల్లో తనఖా పెట్టిన ఇంటి పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను తిరిగి లబ్ధిదారులకు అందించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది పేద కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది.ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు పేదల సొంతింటిపై హక్కును మరింత భద్రం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.గతంలో ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల ద్వారా ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీతో పాటు బ్యాంకు రుణాలు కూడా అందించేది. రుణాల మంజూరులో భాగంగా లబ్ధిదారుల ఇంటి పట్టాలను బ్యాంకులు షూరిటీగా తీసుకునేవి. రుణ వాయిదాలు పూర్తిగా చెల్లించిన అనంతరం ఆ పత్రాలను తిరిగి ఇవ్వాల్సి ఉండేది. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇందిరమ్మ పథకం నిలిచిపోవడంతో వివిధ కారణాల వల్ల అనేకమంది లబ్ధిదారులకు వారి ఇంటి పట్టాలు తిరిగి అందలేదు.

తహసీల్దార్ కార్యాలయాల్లోనే వేలాది పట్టాలు

దాదాపు దశాబ్దానికి పైగా ఇంటి పట్టాల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తనకు పలువురు విజ్ఞప్తులు చేయడంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితాపై సమీక్షలు జరుగుతున్న సమయంలో తహసీల్దార్ కార్యాలయాల్లో పెద్ద సంఖ్యలో లబ్ధిదారుల ఇంటి పట్టాలు ఉన్న విషయం ముఖ్యమంత్రి దృష్టికి వచ్చిందన్నారు.

వెంటనే పేదల ఇంటి పట్టాలను వారికి తిరిగి అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు తనఖాలో ఉన్న పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు తిరిగి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఎన్నో ఏళ్లుగా తమ ఇంటి పత్రాల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఊరట కలగనుంది.

ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం

- ముంబైలో పార్లమెంటరీ కమిటీ సమావేశాల్లో పాల్గొన్న ఎంపీ మల్లు రవి
- రిజర్వేషన్లు, ఉద్యోగ అవకాశాలు, పదోన్నతులపై సంస్థల ఉన్నతాధికారులతో చర్చలు

ముంబై, నవంబర్ 16: అనంత జనశక్తి న్యూస్



షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమం, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధికారిక పర్యటనలో భాగంగా నాగర్‌కర్నూల్ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి సోమవారం ముంబైలో జరిగిన సమావేశాల్లో పాల్గొన్నారు.ఈ పర్యటనలో భాగంగా షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (SCI), బ్యాంక్ ఆఫ్ ఇండియా (BOI), మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (MDL) సంస్థలను పార్లమెంటరీ కమిటీ సందర్శించింది. ఆయా సంస్థల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కమిటీ సభ్యులు సమావేశమయ్యారు. అనంతరం సంస్థల ఉన్నతాధికారులు, యాజమాన్యాలతో చర్చలు జరిపారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగ అవకాశాలు, తగిన ప్రాతినిధ్యం, రిజర్వేషన్ల అమలు, పదోన్నతులు, ఉద్యోగుల సంక్షేమం, రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణ వంటి కీలక అంశాలపై చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించేలా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, వారసత్వానికి ప్రతీకలైన ముంబై దాదర్‌లోని ఇందు మిల్ ప్రాజెక్టు, చైత్యభూమిని సందర్శించే కార్యక్రమంలోనూ పార్లమెంటరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ఆర్థిక సాధికారత కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులు సమర్థవంతంగా అమలయ్యేలా నిరంతరం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. అణగారిన వర్గాలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

దివంగత ఉద్యోగిని కుటుంబానికి
ఎస్కేయూ ఉద్యోగుల ఆర్థిక చేయూత



- ఒక రోజు వేతనం విరాళంగా అందజేత..
మానవతా దృక్పథాన్ని చాటుకున్న ఉద్యోగులు

అనంతపురం నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో మినిమమ్ స్కేల్ ఉద్యోగినిగా పనిచేసి ఇటీవల మృతి చెందిన నాగమణి కుటుంబానికి విశ్వవిద్యాలయ ఉద్యోగులు ఆర్థిక చేయూత అందించారు. ఉద్యోగుల ఐక్యత, మానవతా దృక్పథాన్ని చాటుకుంటూ తమ ఒక రోజు వేతనాన్ని విరాళంగా అందజేశారు.విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ఇ. రమేష్ బాబు, మినిమమ్ స్కేల్ అసోసియేషన్ ఉద్యోగులు కలిసి సేకరించిన విరాళానికి సంబంధించిన చెక్కును నాగమణి భర్త వివేకానందకు అందజేశారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో పనిచేసిన ఉద్యోగుల కుటుంబాలు కష్టకాలంలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యోగుల మధ్య ఐక్యత, పరస్పర సహకారం, మానవతా విలువలు ఎంతో గొప్పవని కొనియాడారు.దివంగత ఉద్యోగిని కుటుంబానికి సహాయం అందించేందుకు ముందుకొచ్చిన విశ్వవిద్యాలయ ఉద్యోగుల ఔదార్యంపై పలువురు అభినందనలు తెలిపారు.

క్రీడా పోటీల్లో నారాయణ గోమతి
సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థినుల ప్రతిభ

బ్యాడ్మింటన్‌లో రజతం.. రోలర్ హాకీలో కాంస్య పతకం కైవసం

నెల్లూరు నవంబర్ 16, అనంత జనశక్తి న్యూస్

క్రీడా పోటీల్లో నారాయణ గోమతి సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థినులు సత్తాచాటారు. రాష్ట్ర, అంతర్ జిల్లాల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు.పాఠశాలలో 7వ తరగతి A విభాగం ఒలింపియాడ్ విద్యార్థిని జి. హాసిని అనన్య కడపలో నిర్వహించిన SGF ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ 2026లో ద్వితీయ స్థానం సాధించి రజత పతకాన్ని కైవసం చేసుకుంది.అదే తరగతికి చెందిన మరో విద్యార్థిని ఎం. చైత్ర రెడ్డి పశ్చిమగోదావరి జిల్లా తణుకులో నిర్వహించిన 38వ రాష్ట్ర స్థాయి రోలర్ హాకీ ఛాంపియన్‌షిప్ 2026లో కాంస్య పతకాన్ని సాధించింది.విద్యార్థినుల విజయాల పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ పవనార్క్, క్లస్టర్ ప్రిన్సిపాల్ కాంతి, అకాడమిక్ డీన్ నారాయణ రావు, ఒలింపియాడ్ ఇన్‌ఛార్జ్ సోమేశ్వరి, 7వ తరగతి ఒలింపియాడ్ క్లాస్ ఇన్‌ఛార్జ్ నీరజ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారిలోని నైపుణ్యాలను వెలికితీసేందుకు పాఠశాల నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం పేర్కొంది.



జనగణన-2027 రెండో దశపై ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ

అనంతపురం నవంబర్ 16 అనంత జనశక్తి న్యూస్



జనగణన-2027 రెండో దశ జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఫీల్డ్ ట్రైనర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం జిల్లాకు చెందిన 2, 3 బ్యాచ్‌ల ఫీల్డ్ ట్రైనర్లకు సోమవారం జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెఎన్‌టీయూ)లోని సివిల్ ఇంజినీరింగ్ విభాగం సెమినార్ హాల్‌లో శిక్షణ ఇచ్చారు.జిల్లా రెవెన్యూ అధికారి మాలోల ఈ కార్యక్రమానికి హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన ప్రక్రియ విజయవంతం కావడంలో ఫీల్డ్ ట్రైనర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.జనాభా గణనలో ఖచ్చితత్వం, పారదర్శకత, సమన్వయానికి ప్రాధాన్యత ఇవ్వాలని, సంబంధిత సిబ్బందికి విధులపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెన్సెస్ డిప్యూటీ డైరెక్టర్ డిబాకర్ బరిహా, సెన్సెస్ స్టాటిస్టికల్ ఆఫీసర్ దీపక్ భరద్వాజ్, సూర్యవర్ధన్ రెడ్డి, కలెక్టరేట్ సెన్సెస్ డీటీ మధుసూదన్ రావు, మాస్టర్ ట్రైనర్లు కిరణ్, జి.ఎల్. ఎన్. ప్రసాద్, రెండు బ్యాచ్‌లకు చెందిన ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొన్నారు.



ఈ మూడు డ్రింకులు కొంచెం తాగినా చాలు మీకు మతిమరుపు వచ్చే ప్రమాదం పెరిగిపోతుంది

అల్జీమర్స్ లేదా మతిమరుపు వ్యాధి అనేది వయసుతో ముడిపడి ఉంటుంది. వయసు పెరిగే కొద్దీ ఎంతోమందిలో ఈ సమస్య కనిపిస్తోంది. ఇప్పుడు ఒత్తిడి కారణంగా మానసిక సమస్యల కారణంగా ముందుగానే అల్సీమర్స్ వచ్చేస్తోంది. చెడు జీవన శైలి కారణంగా కూడా అల్జీమర్స్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎవరైతే ప్రతిరోజూ మూడు రకాల పానీయాలు తాగుతారో వారు అల్జీమర్స్ వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చల్లటి డైట్ సోడా, చక్కెర నిండిన కాఫీ, వెన్న తీసిన పాలు... ఈ మూడూ ప్రతిరోజు కొంచెం తాగిన చాలు త్వరలోనే మీరు అల్జీమర్స్ వ్యాధిని బారిన పడే అవకాశం ఉందని సైన్సు చెబుతోంది.



న్యూరో సైంటిస్టులు చెబుతున్న ప్రకారం ఈ సాధారణ పానీయాలు అల్జీమర్స్ వ్యాధి ప్రమాదాన్ని పెంచుతాయని తెలుస్తోంది. వీటిని అప్పడప్పుడు తీసుకోవడం కూడా దీర్ఘకాలిక హానిని కలిగిస్తాయి. ఇక రోజువారి అలవాటుగా తాగేవారు ఇతరులతో పోలిస్తే త్వరగానే అల్జీమర్స్ వ్యాధి బారిన పడతారని సైంటిస్టులు చెబుతున్నారు.



డైట్ సోడా

చాలామంది డైట్ సోడా తాగడం ఆరోగ్యానికి మంచిదిగా చెప్పుకుంటారు. రక్తంలో చక్కెర నియంత్రించడానికి, బరువు పెరగకుండా అడ్డుకోవడానికి ఇది ఆరోగ్యకరమైనదిగా అనుకుంటారు. ప్రతిరోజు డైట్ సోడా తాగే వారి సంఖ్య కూడా ఎక్కువే. కానీ మీరు ఈ పానీయం ప్రతిరోజూ తాగడం వల్ల బ్రెయిన్ స్ట్రోక్, అల్జీమర్స్ వచ్చే అవకాశం మూడు రెట్లు ఎక్కువగా పెరుగుతోందని పరిశోధన చెబుతోంది. వీటిలో అస్పర్టమే, సూక్రాలోజ్ వంటి కృత్రిమ తీపి పదార్థాలు ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని చెడగొడతాయి. ఇన్సులిన్ సున్నితత్వాన్ని మార్చేస్తాయి. దీనివల్ల మెదడులో ఇన్ఫ్లమేషన్ పెరిగిపోయి అల్జీమర్స్ వ్యాధి వస్తుంది.దీనికి బదులుగా తాజా పుదీనాతో చేసే నీటిని తాగడం మంచిది. చల్లటి నీటిలో పుదీనా ఆకులను వేసి కాసేపు నానబెట్టి



అందులో నిమ్మరసం పిండుకొని తాగితే డైట్ సోడా కన్నా చాలా రుచిగా ఉంటుంది.

చక్కెర నిండిన కాఫీ

కాఫీ రోజుకి ఒకటి తాగడం ఆరోగ్యానికి మంచిదే. కానీ అందులో చక్కెర అధికంగా వేసుకొని తాగితే మాత్రం ఎంతో ప్రమాదకరం. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా చక్కెర కలిపిన కాఫీ తాగడం వల్ల ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదని వివరిస్తోంది. చక్కెర ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుందని.. ఇది కాలక్రమేనా మెదడులో ఇన్సులిన్ నిరోధకతకు కారణం అవుతోందని న్యూరో సైంటిస్ట్ రాబర్ట్ లవ్ చెబుతున్నారు. మెదుడుకు గ్లూకోజ్ ను ప్రాసెస్ చేసేందుకు ఇన్సులిన్ అవసరం పడుతుంది. ఎప్పడైతే ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుందో మెదడు కణాలు పని చేయకుండా మరణించడం ప్రారంభిస్తాయి. దీనివల్ల అల్జీమర్స్ వ్యాధి వచ్చే అవకాశం పెరుగుతుంది.

వెన్న తీసిన పాలు

వెన్న తీసిన పాలు తాగడం వల్ల బరువు పెరగమని చాలా మంది అనుకుంటారు. కానీ ఇలాంటి పాలు తాగడం వల్ల మెదడు ఆరోగ్యం చెడిపోతుంది. ఇందులో చాలా తక్కువగా కొవ్వు ఉంటుంది. అందుకే గుండెకు ఎంతో మంచిదని చెప్పుకుంటారు.

నిజానికి పాల నుంచి కొవ్వును తొలగించడం వల్ల విటమిన్ ఏ, విటమిన్ డి, విటమిన్ ఈ, విటమిన్ కె... వంటి విటమిన్లు కూడా తొలగిపోతాయి. ఇవన్నీ కూడా కొవ్వులో కరిగే విటమిన్లు. మెదడు రక్షణకు అత్యవసరమైనవి. ఎప్పడైతే మీరు వీటిని తొలగిస్తారో మెదడు ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు అందవు. దీని వల్ల కూడా అల్జీమర్స్ వ్యాధి బారిన మెదడు పడే అవకాశం ఉంది.

పిల్లల్లో ఈ లక్షణాలు కనిపిస్తే వారికి డయాబెటిస్ ఉందని అర్థం, వీటిని నిర్లక్ష్యం చేయకండి



డయాబెటిస్ అంటే కేవలం పెద్దల్లో వచ్చేదని ఎక్కువమంది అనుకుంటారు. నిజానికి డయాబెటిస్ ఇప్పుడు పిల్లల్లో కూడా వస్తున్నట్టు గుర్తించారు. వారసత్వంగా అలాగే చెడు జీవనశైలి కారణంగా ఇలా డయాబెటిస్ వస్తున్న పిల్లల సంఖ్య పెరుగుతోంది. వారిలో కనిపించే కొన్ని రకాల లక్షణాలను తల్లిదండ్రులు విస్మరిస్తున్నారు. పిల్లల్లో డయాబెటిస్ లక్షణాలు చాలా సూక్ష్మంగా ఉంటాయి వాటిని గమనించి తల్లిదండ్రుల అర్థం చేసుకొని తగిన చికిత్సను సరైన సమయానికి అందించాలి.



పిల్లల్లో డయాబెటిస్ లక్షణాలు

పిల్లల్లో టైప్ 2 డయాబెటిస్ అనేది నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది. దానివల్ల లక్షణాలు ఒకేసారి బయటపడవు. తక్కువగా ఈ లక్షణాలు బయటపడుతూ ఉంటాయి. మీ బిడ్డ తగినంత నీరు తాగుతూ ఉన్నా కూడా తరచూ దాహం వేస్తుంటే మీరు ఆ విషయాన్ని విస్మరించకూడదు. టైప్ 2 డయాబెటిస్ లో ఎంత నీరు తాగినా దాహం వేయడం అనేది ఒక ప్రధాన లక్షణంగా చెప్పుకుంటారు. ఎందుకంటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరిగిపోయినప్పుడు అవి కణజాలాల నుండి ద్రవాన్ని ఫీల్ చేసుకుంటాయి. దీనివల్ల డిహైడ్రేషన్ సమస్య వస్తుంది. అందుకే ఎంత నీరు తాగిన దాహం వేస్తూనే ఉంటుంది.

ఇక నీరు తాగిన తర్వాత తరచూ మూత్ర విసర్జనకు వెళుతూ ఉంటారు. మూత్రపిండాల్లో గ్లూకోజ్ అధికంగా పెరిగినప్పుడు అది మాత్రం ద్వారా బయటికి పోతుంది. అందుకే తరచూ పిల్లలు మాత్రం మూత్రవిసర్జనకు వెళుతూ ఉంటారు. ఇలా వెళుతూ ఉన్నా కూడా మీరు తేలిగ్గా తీసుకోకుండా తగిన చికిత్సలు చేయించాలి. తగిన పరీక్షలు చేయించాలి.



పిల్లలు బరువు తగ్గుతున్నా...

పిల్లలు చక్కగా తింటున్న కూడా బరువు పెరగకుండా.. తగ్గుతూ ఉన్నారంటే అది ఖచ్చితంగా సీరియస్ విషయంగానే తీసుకోవాలి. ఆకలి వేస్తున్నప్పటికీ ఆహారం తింటున్నప్పటికీ బరువు తగ్గిపోతున్నారంటే అది మధుమేహానికి ఒక హెచ్చరికగా భావించాలి. అలాగే పిల్లల్లో ఆకలి అధికంగా పెరగడం కూడా మధుమేహానికి వచ్చిందని చెప్పే వార్నింగ్ సైన్ గానే తెలుసుకోవాలి.

పిల్లలు తగినంత ఇన్సులిన్ లేకపోవడం వల్ల శరీరం శక్తి కోసం గ్లూకోజ్ ను ఉపయోగించకుండా వదిలేస్తుంది. అప్పడు ఇది కొవ్వు కండరాలను విచ్ఛిన్నం చేస్తుంది. దీని వల్ల కూడా బరువు తగ్గిపోతూ ఉంటారు. కాబట్టి బరువు తగ్గడం అనేది మంచి లక్షణం కాదు.

నిత్యం అలిసిపోయినట్టు కనిపిస్తున్నా

పిల్లలు బలహీనంగా కనిపిస్తున్న నిత్యం అలసిపోయినట్టు ఒకచోట కూర్చోవడం, పడుకోవడం వంటివి చేస్తున్నా కూడా డయాబెటిస్ వచ్చిందేమోనని అనుమానించాలి. తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి కానప్పుడు గ్లూకోజ్ ను కణాలు ఉపయోగించుకోలేవు. దీనివల్ల వారిలో చక్కెర స్థాయిలు పడిపోతాయి. దీనివల్ల నీరసంగా, బద్ధకంగా, చిరాకుగా ఉంటారు. ఈ పని పైన ఏకాగ్రత పెట్టలేరు. ఇలాంటి లక్షణాలు మీ పిల్లల్లో గుర్తిస్తే మీరు వెంటనే వైద్యులను కలిసి తగిన పరీక్షలు చేయించండి.

చర్మంపై ఎక్కడైనా నల్లగా మచ్చలు కనిపిస్తున్న తేలిగ్గా తీసుకోకండి.

ముఖ్యంగా మెడ చుట్టూ, చంకల్లోనూ, గజ్జల్లోను ఇలాగా నల్ల మచ్చలు కనబడకూడదు. ఇది ఇన్సులిన్ నిరోధకతను సూచిస్తుంది. టైప్ 2 డయాబెటిస్ తో ఈ నల్ల మచ్చలకు అనుబంధం ఉంటుంది. అక్కడ ఉన్న చర్మం గరుకుగా మారి ముదురు రంగు ప్యాచ్ లాగా ఏర్పడుతున్నా కూడా తేలిగ్గా తీసుకోకండి. చాలామంది ఇలా చర్మం గరుకుగా మారి ప్యాచుల్లా ఏర్పడితే తామర అనుకుంటారు... కానీ అది డయాబెటిస్ లక్షణం కూడా కావచ్చు.

నా ప్రశాంతతకు కారణం విక్కీనే

నటి, వ్యాపారవేత్త, తల్లి... ఇలా జీవితంలో విభిన్నమైన పాత్రలను పోషిస్తున్నప్పటికీ తాను తన అభిరుచులకి ఎంతో ప్రాధాన్యత ఇస్తానంటున్నారు బాలీవుడ్ తార కత్రినా కైఫ్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. "ఏ వృత్తిలో రాణించాలనుకున్నా ఆ పని పట్ల అభిరుచి ఉండాలి. ఆ అభిరుచే రిస్కులు తీసుకోవడం, సవాళ్లను అధిగమించడం, లక్ష్యాలకు కట్టుబడి ఉండేలా ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ఏదైన పనిని ఇష్టంతో చేస్తూ ఉంటే సమయాన్ని పట్టించుకోము. కానీ, మనకి మనం అలా సమయం ఇచ్చుకోవడం కూడా అంతే ముఖ్యం. జీవితంలో బాధ్యతలతో పాత్రలు మారుతున్న కొద్దీ మనల్ని నిలదొక్కుకోవడానికి మనకి మనం ఓ అవకాశం ఇవ్వాలి. ఒక నటి అయినా వ్యాపారవేత్త అయినా అన్నింటినీ ఎలా బ్యాలెన్స్ చేసుకోవాలో తెలుసుకోవడానికి కొంచెం సమయం పడుతుంది. కొన్నిసార్లు ప్రతీది సరిగ్గా జరగడం లేదని తీవ్ర ఒత్తిడికి గురవుతుంటాం. అలాంటి సమయాల్లో మనతో మనం కఠినంగా వ్యవహరించకూడదు. నా విషయంలో నా భర్త విక్కీ చాలా మద్దతు ఇస్తారు. పనులతో బిజీ అయిపోయినా, ఎంత ఆందోళనలో ఉన్నా.. తనే నన్ను ప్రశాంతంగా ఉంచుతారు" అని చెప్పారు.



'బతికి బయట పడ్డా'..



గత కొన్ని రోజులుగా బాలీవుడ్ ఇండస్ట్రీలో నటీనటులకు బెదిరింపులు తీవ్ర చర్చనీయాంశమవుతోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అగ్రకథానాయకుడు అమితాబ్ బచ్చన్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఆయన కేవలం రెండు పదాలతో చేసిన వ్యాఖ్య అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. నవంబరు 15 అర్ధరాత్రి అమితాబ్ తన ఎక్స్‌లో 'బతికి బయటపడ్డాం' అని పోస్ట్ పెట్టారు. అయితే ఈ వ్యాఖ్య వెనుక కారణమేంటో ఆయన వెల్లడించలేదు. అదే సమయంలో ఆయనపై దాడికి కుట్ర జరిగినట్లు వార్తలు రావడంతో ఈ పోస్ట్ ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు.. ముంబయిలోని అమితాబ్ నివాసం 'జల్సా' బయట కాల్పులు జరిపేందుకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన కొందరు వ్యక్తులు కుట్ర పన్నినట్లు దిల్లీ పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు అనుమానిత షూటర్లను పోలీసులు అరెస్టు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత నెల రోజుల్లో అమితాబ్ నివాసం జల్సాకు మూడుసార్లు బాంబు బెదిరింపులు వచ్చాయి. అక్టోబరు 23, నవంబరు 6, నవంబరు 12 తేదీల్లో ఈ-మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. దీంతో ముంబయి పోలీసులు ఆయన నివాసం వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అదనపు పోలీసులతో పాటు బారికేడ్లను ఏర్పాటు చేశారు.

తేజ సజ్జా నిశ్చితార్థం.. ప్రముఖుల హాజరు



యువ నటుడు తేజ సజ్జా త్వరలో పెళ్లి చేసుకోనున్న సంగతి తెలిసిందే. నేడు ఆయన నిశ్చితార్థం హైదరాబాద్‌లో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావుతో పాటు.. దర్శకులు రాఘవేంద్రరావు, ప్రశాంత్ వర్మ, కార్తిక్ ఘట్టమనేని, నటులు చిరంజీవి, రవితేజ, రానా, శివాజీ, వరలక్ష్మి శరత్‌కుమార్ దంపతులు, నిర్మాతలు విశ్వప్రసాద్, సాహూ గారపాటి వేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు . డిసెంబరులో రాజస్థాన్‌లోని ఉదయ్‌పుర్ వేదికగా తేజ సజ్జా వివాహం జరగనుంది. ఆ తర్వాత హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. కాగా.. తమది పెద్దలు కుదిర్చిన సంబంధమని, వధువు కుటుంబానికి సినీ పరిశ్రమతో సంబంధం లేదని తేజ ఇటీవల చెప్పారు. అమ్మాయి కుటుంబం టెక్నాలజీ వ్యాపారంలో ఉన్నట్లు వెల్లడించారు.

అదంతా నచ్చిన పని చేయాలనే పట్టుదల!

"కోరుకున్న పాత్రలు దొరకడం కష్టంగానే ఉన్నప్పటికీ మనసుకు నచ్చిన కథలు, నా ఆలోచనలకు దగ్గరగా ఉండే పాత్రల కోసమే ఎదురుచూస్తాన"ని అంటున్నారు కథానాయిక అదితి రావ్ హైదరీ. ఓవైపు ఓటీటీలు, మరోవైపు విభిన్నమైన కథలతో ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేస్తున్నారీ తార. ప్రస్తుతం అదితి.. పంకజ్ త్రిపాఠి జోడీగా 'పరివారిక్ మనురంజన్' చిత్రంతో ఓటీటీ వేదికగా సందడి చేస్తున్నారు. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఆమె సినీ ప్రయాణం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "కథ నచ్చితేనే సినిమా చేయడానికి అంగీకరిస్తాను. కథ, దర్శకుడు.. ఈ రెండింటికే ఎక్కువ ప్రాధాన్యమిస్తా. ప్రతిభావంతులైన దర్శకులు నన్ను ఎంపిక చేసుకునే స్థాయిలో నేను ఉండాలని కోరుకుంటున్నాను. అలాంటి అవకాశాలు అంత సులభంగా రావు. మంచి పాత్రల కోసం సరైన వ్యక్తులు నన్ను వెతుక్కుంటూ వస్తారని నమ్ముతున్నా. కొత్త విషయాలను తెలుసుకోవడం, నేర్చుకోవడం నాకెప్పుడూ ఇష్టమే. అలాగే ఇష్టం లేని కథలను అస్సలు అంగీకరించను. ఇదంతా నచ్చిన పని చేయాలనే పట్టుదల మాత్రమే. ప్రస్తుతం నేను కోరుకున్న స్థాయికి దగ్గర్లోనే ఉన్నానని భావిస్తున్నా. అయినప్పటికీ నాకు నచ్చిన పాత్రలు దక్కించుకోవడం ఇప్పటికీ సవాలుగానే ఉంది. కానీ సరైన అవకాశాలు వస్తాయనే నమ్మకంతో నా కెరీర్‌ని కొనసాగిస్తున్నా." అన్నారు అదితి.



భారత్‌లో 2031 వన్డే ప్రపంచకప్



బాలి: ఐసీసీ 2035 వరకు మేజర్ టోర్నమెంట్ల షెడ్యూలును ఆదివారం ధ్రువీకరించింది. భారత్ 2029 ఛాంపియన్స్ ట్రోఫీ, 2031 వన్డే ప్రపంచకప్‌లకు ఆతిథ్యమివ్వనుంది. 2006 తర్వాత భారత్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుండడం ఇదే తొలిసారి. ఈ టోర్నీని 2029 అక్టోబరు 9 నుంచి 28 వరకు నిర్వహిస్తారు. 2031 ప్రపంచకప్ అక్టోబరు 9 నుంచి నవంబరు 23 వరకు జరుగుతుంది. ఈ టోర్నీకి బంగ్లాదేశ్ సహ ఆతిథ్య దేశం. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో 2028 టీ20 ప్రపంచకప్, ఇంగ్లాండ్‌లో 2030 టీ20 ప్రపంచకప్, 2031 ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరుగుతాయి. 2031 తర్వాతి జరిగే టోర్నీల ఆతిథ్య దేశాలను ఇంకా ఖరారు చేయలేదు. 2032లో టీ20 ప్రపంచకప్, 2033లో డబ్ల్యూటీసీ ఫైనల్, 2033లో ఛాంపియన్స్ ట్రోఫీ, 2034లో టీ20 ప్రపంచకప్, 2035లో డబ్ల్యూటీసీ ఫైనల్, 2035లో వన్డే ప్రపంచకప్ జరుగుతాయి. ఒలింపిక్ క్వాలిఫయర్స్.. బంగ్లాదేశ్, అమెరికాలో: 2028 లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్ క్రికెట్ క్వాలిఫయర్స్‌కు బంగ్లాదేశ్, అమెరికా ఆతిథ్యం ఇవ్వనున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చిలో ఈ పోటీలు జరగనున్నాయని ఐసీసీ వెల్లడించింది.

మళ్లీ జై షానే.. ఐసీసీ ఛైర్మన్‌గా ఏకగ్రీవం



అంతర్జాతీయ క్రికెట్ మండలి ఛైర్మన్‌గా జై షా రెండోసారి నియమితులయ్యారు. ఇండోనేసియాలోని బాలి వేదికగా జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో.. డైరెక్టర్లు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లకు జై షా కృతజ్ఞతలు తెలిపారు. ఐసీసీ ఛైర్మన్‌గా కొనసాగడం తనకు గౌరవంతోపాటు బాధ్యత అని ఆయన వెల్లడించారు.

"ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ప్రయోజనాల కోసం సభ్య దేశాలతో కలిసి పనిచేస్తా. క్రికెట్ చరిత్రలో అత్యంత కీలకమైన, ఆసక్తికరమైన స్టేజ్‌లోకి అడుగుపెడుతున్నాం. 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనం గొప్ప అవకాశం. ఒలింపిక్స్‌తో కొత్త ప్రేక్షకులకు క్రికెట్‌ను ఘనంగా పరిచయం చేద్దాం" అని జై షా పోస్టు పెట్టారు.

అవును.. గంభీర్ ఆందోళన సరైందే: రవిశాస్త్రి



న్యూజిలాండ్‌తో ఐదు వన్డేల సిరీస్‌ను భారత్ 3-1 తేడాతో కైవసం చేసుకుంది. కానీ, ఈ సిరీస్‌లో భారత బ్యాటింగ్ లైనప్ తీవ్రంగా ఇబ్బంది పడింది. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా పరుగులు చేయలేకపోయారు. మరీ ముఖ్యంగా నాలుగో వన్డేలో 89 పరుగులకే కుప్పకూలడం అభిమానులను తీవ్రంగా బాధించింది. దక్షిణాఫ్రికా వేదికగా వన్డే ప్రపంచ కప్ మెగా టోర్నీకి ఇంకా కొన్ని నెలలే ఉండగా.. విదేశీ గడ్డపై మన ఆటగాళ్లు విఫలం కావడం ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కూ అసహనం తెప్పించింది. నాలుగో వన్డే తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గంభీర్ దీనిపై ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ విషయంలో మాజీ కోచ్ రవిశాస్త్రి కూడా తాజాగా గంభీర్‌కు మద్దతుగా నిలిచాడు. "టీమ్ఇండియా బ్యాటింగ్‌తో తాను తీవ్ర నిరుత్సాహానికి గురయ్యానని, సఫారీ గడ్డపై దాదాపు ఇవే పరిస్థితులు ఉంటాయని గంభీర్ అన్నాడు. అతడు చెప్పిన మాటలు వాస్తవం. భవిష్యత్తులో మరింత మెరుగైన, బాధ్యతాయుతమైన ఆటతీరును ప్లేయర్ల నుంచి ఆశిస్తున్నా. కొన్నిసార్లు పరిస్థితులు కఠినంగా ఉంటాయి. అలాంటప్పుడు కాస్త ఓపికగా ఆడాల్సి ఉంటుంది. ప్రతిసారీ 320-330 పరుగుల టార్గెట్‌ను ఉంచలేం. 260 రన్స్ చేసినా మ్యాచ్ విన్నింగ్ స్కోరే అవుతుంది" అని రవిశాస్త్రి తెలిపాడు.

ముంబయి వీధుల్లో బ్రిటన్ యువరాజు దంపతులు.. సచిన్‌తో గల్లీ క్రికెట్





బ్రిటన్ యువరాజు విలియం, యువరాణి కేట్ భారత్‌లో పర్యటిస్తున్నారు. దాదాపు పదేళ్ల తర్వాత మూడు రోజుల పర్యటనకు వారిద్దరూ భారత్‌కు వచ్చారు. క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌తో కలిసి సరదాగా ముంబయిలో ప్రిన్స్ విలియం దంపతులు గల్లీ క్రికెట్ ఆడారు. ఆ తర్వాత ముగ్గురూ కలిసి అక్కడి వీధుల్లో చక్కర్లు కొట్టారు. స్ట్రీట్ ఫుడ్‌ను ఆస్వాదించారు. మంగళవారం ఎర్త్‌షాట్ ప్రైజ్ కార్యక్రమంలో యువరాజు దంపతులు పాల్గొంటారు. ఆ తర్వాత దిల్లీ చేరుకుని బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అవుతారు. కాగా.. సచిన్‌తో కలిసి వీరు ముంబయి వీధుల్లో విహరిస్తున్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

PRINTER, PUBLISHER AND OWNED BY SHANKARAGALLU VENKATESULU, AND PRINTED AT FLAT NO 402,4 FLOOR RADHAMADHAV NILAYAM,BESIDE SURYAVAMSHIGARDEN2,SURYAVAMSHI COLONY, PEDDA AMBERPET., RANGAREDDY, TELANGANA 501505. EDITOR : SHANKARAGALLU VENKATESULU. Printing Press M/S. TRIPURA PUBLICATIONS HOUSE NO.: 58518, REVENUE WARD NO: 05, ASHOK NAGAR COLONY, KAMAREDDY (TOWN & POST), MANDAL, TELANGANA 503111. Email: anantha janasakshi2019@gmail.com, Cell : 9533633213, RNI REGD NO : TGTEL/26/A4945